


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



బుద్ధగయను సందర్శించిన స్పీకర్ అయ్యన్న

9



మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్-మిలిందా గేట్స్ ఫౌండర్ బిల్‌గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చినట్టు సమాచారం.

# 1995లో ఐటీ.. 2025లో ఏఐ!

దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో ఏపీ సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. చాలాకాలం తర్వాత విజనరీ చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. బిల్‌గేట్స్‌తో చంద్రబాబు భేటీలో అనేక ఆసక్తికర అంశాలు చర్చకు వచ్చాయి. ఈ భేటీని పురస్కరించుకుని.. '1995లో ఐటీ.. 2025లో ఏఐ' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. బిల్‌గేట్స్‌తో భేటీలో 'ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రో సాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని' చంద్రబాబు గుర్తు చేశారు. దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని బిల్‌గేట్స్‌ను కోరరు. ఏపీలో సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని.. దీనిద్వారా ప్రజలకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు లభిస్తాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని బిల్‌గేట్స్‌ను ఆహ్వానించారు. ఆఫ్రికా తరహాలో హెల్త్ డ్యాష్‌బోర్డు ఏర్పాటుకు సహకరించాలని కోరారు. బిల్‌గేట్స్ సలహాలు రాష్ట్ర ఐటీ అభివృద్ధికి దోహదపడతాయని లోకేష్ పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బిల్‌గేట్స్.. బాబు, లోకేష్‌కు హామీ ఇచ్చారు.

(ముఖ్యమంత్రి చంద్రబాబు కథనాలు లోపలి పేజీల్లో)

2




## ఏపీలో.. గూగుల్ క్లౌడ్

- సర్వర్ సప్లై చైన్‌ను ఏపీతో అనుసంధానించండి
- పెప్సికో ప్రతినిధులతో సీఎం సానుకూల భేటీ

6



## సామాజిక అవసరాలకే కృత్రిమ మేధ

- అన్నివర్గాలకూ ఇంటెలిజెంట్ ఇండస్ట్రీ ప్రయోజనాలు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్

# ఎటుచూసినా లోకేష్!



## గేమ్ ఛేంజర్

యువనేత నారా లోకేష్ పుట్టినరోజు ప్రత్యేక సంచిక

- దావోస్‌ను దున్నేస్తున్న ఐటీ మంత్రి
- విస్తృత భేటీలతో ఉరుకులు పరుగులు
- దిగ్గజ కంపెనీల నుంచి సానుకూల స్పందన
- భవిష్యత్ ఏఐదేనంటూ ప్రతినిధులకు పిలుపు
- టెక్ ఫీల్డ్స్‌నే టార్గెట్ చేస్తున్న యవనేత
- ఎడ్యుకేషన్ గవర్నర్ల సమావేశంలో కీలకోపన్యాసం

పెట్టుబడుల సాధనే లక్ష్యంగా దావోస్‌లోకి అడుగుపెట్టిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం –మూడోరోజు మరింత దూకుడు ప్రదర్శించింది. విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకపక్క.. యువమంత్రి నారా లోకేష్ మరోపక్క –క్షణం తీరికలేకుండా భేటీలమీద భేటీలతో ప్రపంచ దిగ్గజ కంపెనీలను రాష్ట్రాభివృద్ధిలో భాగస్తులను చేయడానికి అలుపెరుగని కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ఐటీ మంత్రి నారా లోకేష్ –పక్కా ప్రణాళికతో దిగ్గజ కంపెనీల సీఈవోలు, అధినేతలను కలుస్తూ –'మీరు వస్తే ఏపీ భవిష్యత్ ఎలా ఉండబోతోందో కళ్లకుకట్టినట్టు వివరిస్తూ.. పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చి ఏపీ అభివృద్ధికి సహకరించా'లని కోరుతున్నారు. ఏపీలో ఆయా కంపెనీల చైన్‌ను విస్తరించడానికి ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయ సహకారాలు, వెసులుబాట్లు కల్పించగలరో స్పష్టంగా వివరిస్తున్నారు. సదస్సు ప్రారంభమైన మూడోరోజు మరింత ఊపు ప్రదర్శించిన యువమంత్రి లోకేష్ –సుమారు 14 దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో భేటీ కావడం ఆహూతులను విస్మయపరుస్తోంది.

ఒకపక్క హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్‌తో సమావేశమైన మరుక్షణమే.. వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ చైర్ జాన్ డ్రూతో సమావేశమై –ఏపీలో డబ్ల్యుటీసీలు

(మిగతా 7వ పేజీలో)





# ఏపీలో.. గూగుల్ క్లౌడ్

- సర్వర్ సప్లై చైన్‌ను ఏపీతో అనుసంధానించండి
- విశాఖలో డిజైన్ కేంద్రం ఏర్పాటు పూర్తి సహకారం
- క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌కు సీఎం ప్రతిపాదన
- మూలపేటలో పెట్టుబడులకు పెట్రోనాస్‌కు ఆహ్వానం
- దావోస్ వేదికగా పెట్టుబడుల ఆకర్షణలో చంద్రబాబు బిజీ
- పెప్సికో ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి సానుకూల భేటీ



పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం

దావోస్ (చైతన్య రథం): సర్వర్‌ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖపట్నంలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి కోరారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం పూర్తిగా వుంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో భాగంగా దావోస్ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. మూడో రోజు పర్యటనలో రాష్ట్రానికి పెట్టుబడుల్ని ఆకట్టుకునేందుకు ప్రముఖ సంస్థల అధిపతులతో చర్చలు జరిపారు.

## గూగుల్‌తో ఇప్పటికే పలు ఒప్పందాలు

క్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలో మూడో అతి పెద్ద సంస్థ అయిన గూగుల్ క్లౌడ్.. తన ప్లాట్‌ఫామ్ కింద ఇప్పటికే భారత్‌లోని ఢిల్లీ, ముంబైలో రెండు క్లౌడ్ రీజియన్లు ఏర్పాటు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో తమ 'డేటా సిటీ' ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ ఎంవోయూ కుదుర్చుకుంది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంపొందించేందకు ఏపీతో ఒప్పందం చేసుకుంది.

## పెట్రోనాస్ ప్రెసిడెంట్‌తో ముఖ్యమంత్రి చర్చలు

పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. 'పెట్రోనాస్' మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మాలిక్యులస్‌కు సంబంధించి భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. 2030కల్లా ఏడాదికి 5 మిలియన్ టన్నుల గ్రీన్‌అమ్మోనియా ఉత్పత్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించి కాకినాడ ప్లాంటులో రూ.13,000కోట్ల నుంచి రూ.15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ,అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముహమ్మద్ తౌఫిక్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## పెప్సీకో అధిపతులతో సమావేశం

పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహెూతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. పెప్సీకో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్. ఇప్పటికే ఏపీలోని శ్రీసిటీలో బాటిలింగ్ ప్లాంట్ నిర్వహిస్తున్న పెప్సికో బెవరేజెస్... విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. కుర్‌కురే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుతోపాటు పెప్సీకో తమ సప్లై చైన్ ద్వారా రైతులకు ప్రయోజనంచేకూర్చేలా ఏపీసీఎన్‌ఎఫ్‌తో భాగస్వామ్యంకావాలని సూచించారు. బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయంలో ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించిన ముఖ్యమంత్రి... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజనెస్ కోసం ఏపీకి రావాలని వారిని ఆహ్వానించారు.



పెప్సీకో ఇంటర్నేషన్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహెూతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం




గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు భేటీ



ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

## ఏపీలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటు చేయండి

- డీపీ వరల్డ్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- పోర్టులను పరిశీలించాల్సిందిగా సూచన

దావోస్ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకు రావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్టాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మూడో రోజు డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ముఖ్యమంత్రి ఈమేరకు చర్చలు జరిపారు. భారతదేశంలో డీపీ వరల్డ్‌కు 5 కంటైనర్ టెర్మినల్స్ ఉన్నప్పటికీ ఏపీలో ఇప్పటివరకు ఒక్కటీలేదని, ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. దీనిపై ఆలోచన చేయాలని రిజ్వాన్ సుమూర్‌ను ముఖ్యమంత్రి కోరారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న సీ పోర్టుల్లోనూ, ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్‌పైనా పెట్టుబడులు పెట్టేందుకు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. డీపీ వరల్డ్ 40కి పైగా దేశాల్లో 82 మెరైన్, ఇన్‌ల్యాండ్ టెర్మినల్స్ నిర్వహిస్తోంది. గ్లోబల్ కంటైనర్ ట్రాఫిక్‌లో దాదపు 10శాతం మార్కెట్ డీపీ వరల్డ్ సొంతం. డీపీ వరల్డ్ రాష్ట్రానికి వస్తే రాష్ట్రంనుంచి అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధికి దోహద పడుతుంది.



## ఏపీలో ఐటీ అభివృద్ధికి సహకరించండి

- గేట్స్ ఫౌండేషన్ కార్యక్రమాలకు ఏపీని గేట్‌వేగా నిలపండి
- మైక్రో సాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌తో చంద్రబాబు, లోకేష్ భేటీ



దావోస్ (చైతన్య రథం): మైక్రో సాఫ్ట్ అధినేత, ప్రపంచ ఐటి దిగ్గజం బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ దావోస్ ప్రొమెనేడ్ మైక్రోసాఫ్ట్ కేఫ్‌లో భేటీ అయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్నపుడు తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ ఐటీ కేంద్రాన్ని నెలకొల్పడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయిన విషయాన్ని బిల్‌గేట్స్‌కు చంద్రబాబు గుర్తుచేశారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటి అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని మంత్రి నారా లోకేష్ కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. మీ అమూల్యమైన సలహాలు మా రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఏపిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ను ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరపున ఏపి ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించండి. రాష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకోసిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని అందించండి. దక్షిణ భారతంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపండి. మీ సహకారంతూ స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా ఏపీ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. విజనరీ లీడర్ చంద్రబాబును చాలాకాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని అంటూ.. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని బిల్ గేట్స్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఆరోగ్యం, విద్య, ఆవిష్కరణలకే మా ప్రాధాన్యత

- సహకరించాలని బీఎంజీఎఫ్‌కు వినతి
- బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ



దావోస్ (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు మూడోరోజు బిల్ గేట్స్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి పలు అంశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని ఈ కేంద్రం ప్రజలకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు అందిస్తుందని చెప్పారు.

### ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సలహా కోరిన సీఎం

ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్శిటీ కోసం బిల్‌గేట్స్‌ను సలహాదారుల మండలిలో భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డులు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. అంతర్జాతీయ ఆవిష్కరణలను స్థానికంగా వినియోగించుకునేలా సాయం అందించాలని కోరారు. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌కు దక్షిణాది రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్‌ను ముఖద్వారంగా చేసుకునేలా సహకరిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

### బీఎంజీఎఫ్ భాగస్వామ్యానికి ఎదురుచూస్తున్నా

చాలా రోజుల తర్వాత బిల్‌గేట్స్‌ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. సాంకేతికతను వినియోగించుకోవడంలోనూ, ఆవిష్కరణలపై దృష్టిపెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని చెప్పారు. ఆరోగ్యం, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇన్నోవేషన్‌పై పరస్పరం సహకరించుకోవడానికి గల అవకాశాలను ఇరువురం చర్చించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలని... ఇందుకోసం ఎదురుచూస్తున్నట్టు తెలిపారు.

### హిందుస్థాన్ యూనిలీవర్‌కు ఆహ్వానం

ప్రపంచవ్యాప్యంగా వినియోగ వస్తువులు విక్రయించే యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఫుడ్, హెూమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్. భారత్‌లో హిందుస్థాన్ యూనిలీవర్ పేరుతో విక్రయాలు జరుపుతోంది. భారత్‌లో డిమాండ్‌కు అనుగుణంగా మరింతగా విస్తరించాలని చూస్తోంది. ఇందులోభాగంగా ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. అలాగే బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా వుంటుందని విల్లెం ఉజ్జెన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినయోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హెూమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు.

### సెన్మట్ సీఈవోతో భేటీ

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్‌వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ -స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

# వచ్చేదంతా ఏఐ హవా!




- 2030నాటికి ట్రిలియన్ డాలర్లను అధిగమించనున్న మార్కెట్
- అంతర్జాతీయంగా ఏఐతోపాటు డాటా సెంటర్లకూ డిమాండ్
- భారత్‌లో 64.4 బిలియన్ డాలర్లకు చేరిన జిసిసి ఆదాయం
- విశాఖపట్నంలో ఎన్విడియా సహకారంతో ఏఐ యూనివర్సిటీ
- భవిష్యత్ ఏఐపై రౌండ్ టేబుల్ మీట్‌లో మంత్రి నారా లోకేష్

దావోస్ (చైతన్య రథం): పెరుగుతున్న ఏఐ మార్కెట్‌కు అనుగుణంగా డాటా సెంటర్లకూ రాబోయే రోజుల్లో డిమాండ్ పెరగనుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 2030నాటికి గ్లోబల్ ఏఐ మార్కెట్ 1.6 ట్రిలియన్లకు, 2032నాటికి 2.74 ట్రిలియన్లకు చేరనుందన్న మెకన్సీ అండ్ గార్టర్ నివేదికను ప్రస్తావించారు. షేపింగ్ ద ఫ్యూచర్ నెక్ట్స్ జెన్ ఏఐ -ఇన్నొవేషన్ హబ్, డాటా ఫ్యాక్టరీ అండ్ ఏఐ యూనివర్సిటీ అంశంపై దావోస్ బెల్వడేర్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. సమావేశంలో ఎన్విడియా గ్లోబల్ హెడ్ ఆఫ్ ఏఐ నేషన్స్ శిల్పా కొల్హాట్కర్ (వర్చువల్‌గా హాజరు), హార్వర్డ్ యూనివర్సిటీ గ్రోత్ ల్యాబ్ విభాగం డైరక్టర్ రిచర్డో హస్మన్, యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ ఇండస్ట్రియల్ ఏఐ ప్రొఫెసర్ అండ్ డైరక్టర్ జె లీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సైబర్ సెక్యూరిటీ ప్రొఫెసర్ సాదీ క్రీజ్ హాజరుకాగా, ఎన్‌డిటివి ప్రాఫిట్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ నీరజ్ షా సంధానకర్తగా వ్యవహరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 2030నాటికి గ్లోబల్ డాటా సెంటర్స్ డిమాండ్ సగటున 19 నుంచి 22 శాతంతో 219 గిగావాట్లకు ఉండొవచ్చని అన్నారు. డాటా సెంటర్ల మార్కెట్‌లో 40శాతం వాటాతో నార్త్ అమెరికా (1000 డాటా సెంటర్లు) ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందన్నారు. ప్రస్తుతం ఒక మిలియన్ ఏఐ వృత్తినిపుణుల కొరత ఉందని తెలిపారు. తాజా నివేదికల ప్రకారం బెంగుళూరులోని సిలికాన్ వ్యాలీ ప్రపంచంలో టాప్ ఇన్నొవేషన్ హబ్‌గా ఉందన్నారు.

ఏఐలో అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతో భారత్ ముందుకెళ్తోందని మంత్రి లోకేష్ వివరించారు. జాతీయ ఏఐ వ్యూహానికి అనుగుణంగా ఆర్థిక వృద్ధి, సామాజికాభివృద్ధి కార్యక్రమాల కోసం ఏఐని ఉపయోగించాలన్న లక్ష్యంతో భారత్ పనిచేస్తోందన్నారు. భారతదేశ ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, వ్యవసాయంతో సహా విభిన్న రంగాల్లో 1600కు పైగా ప్రస్తుతం ఏఐ స్టార్టప్‌లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. రాబోయే రోజుల్లో మరో నాలుగు మిలియన్ ఐటి నిపుణులతో ఏఐలో అధునాతన ఆవిష్కరణలు రానున్నాయి. గవర్నమెంట్ ఏఐ రెడీనెస్ ఇండెక్స్ 2024లో భారత్ ప్రపంచవ్యాప్తంగా 46వస్థానంలో ఉంది. ప్రపంచంలో అత్యధికంగా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి) 1800 భారత్‌లోనే ఉన్నాయి. 2024లో భారతదేశ జిసిసి ఆదాయం 64.6 బిలియన్ డాలర్లకు చేరినట్టు నాస్కామ్ నివేదిక వెల్లడిస్తోంది. భారతదేశ జిసిసి మార్కెట్ 2030నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరి, దీనిద్వారా 2.5 మిలియన్ల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని అంచనా. దేశంలో 57శాతం సంస్థలు ఏఐని వినియోగిస్తున్నాయి, రాబోయే రెండేళ్లలో ఏఐ వినియోగం మరో 25శాతం పెరిగే అవకాశం ఉందని వివరించారు.

అమరావతిని ఏఐ సిటీ ఆఫ్ ఇండియాగా మార్చాలని విజనరీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని లోకేష్ వివరించారు. విశాఖనగరంలో ఏఐ వర్సిటీని కూడా అభివృద్ధి చేయబోతున్నామని, ఇందుకు సంబంధించి మేము ఎన్‌విడియాతో ఎంఓయు కుదుర్చుకునే పనిలో ఉన్నామన్నారు. ఈ వర్సిటీ పరిశోధన దృష్టిని సంభావితం చేయడంలో మాకు సహాయపడుతుందని వివరించారు. ఏపీలో వరల్డ్ క్లాస్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా పలు ప్రముఖ సంస్థలతో మేం టచ్‌లో ఉన్నాం. గ్లోబల్ ఇనిస్టిట్యూట్‌లను రప్పించడంలో మా ముఖ్యమంత్రికి విజయవంతమైన చరిత్ర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కి ఐఎస్‌బి తెచ్చిన విధానం చంద్రబాబు సామర్థ్యానికి గొప్ప ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 2వేలకు పైగా గుర్తింపు పొందిన రిజిస్టర్డ్ స్టార్టప్ కంపెనీలున్నాయి. దేశంలో అతిపెద్ద టాలెండ్ పూల్ కలిగి ఈఓడిబి స్టేట్ ర్యాంకింగ్స్‌లో నిలకడగా టాప్ అచీవర్‌గా ఏపి గుర్తింపు పొందింది. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న ఏఐ మరియు ఎంఎల్‌లో యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాం. భవిష్యత్తులో విద్యార్థుల్లో ఏఐ నైపుణ్యాలను పెంపొందించడానికి 7నుంచి 9వతరగతి వరకు పాఠశాల పాఠ్యాంశాల్లో ఏఐని ప్రవేశపెట్టబోతున్నాం. పింఛనుదారుల గుర్తింపు, పెన్షన్‌ల పంపిణీ కోసం ఏఐ ఆధారిత రియల్ టైమ్ బెనిఫిషియరీ ఐడెంటిఫికేషన్ సిస్టమ్‌ను అమలు చేస్తున్నాం. వ్యవసాయ రంగంలో ఏఐని వినియోగించి ఎప్పటికప్పుడు రైతులకు అవసరమైన టెక్ట్స్ మెసేజ్‌లు పంపడం ద్వారా పంట ఉత్పాదకత పెంపుదలకు చర్యలు చేపడుతున్నాం. ఆంధ్రపదేశ్ అత్యాధునిక ఏఐ కటింగ్ ఎడ్జ్ సొల్యూషన్స్ రూపొందించడమేగాక... భవిష్యత్తులో ఏఐ ఆధారిత ఆవిష్కరణలను కొనసాగించేందుకు దీర్ఘకాల వ్యూహాన్ని అమలు చేస్తున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు.



# ఏపీకి హెచ్‌వీడీసీ సాంకేతికత

- అమలుకు సహకరించాలంటూ లోకేష్ పతిపాదన
- వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణాన్ని వేగవంతం చేయండి
- హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్‌తో మంత్రి లోకేష్ భేటీ



దావోస్ (చైతన్య రథం): హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వెడేర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... సమర్థవంతమైన పవర్ ట్రాన్స్‌మిషన్ కోసం రాష్ట్రంలో హెచ్‌విడిసి (హైవోల్టేజీ డైరక్ట్ కరెంట్) వంటి అధునాతన సాంకేతికతలను అమలు చేయడంలో సహకరించాలని కోరారు. వైజాగ్ మెట్రో ప్రాజెక్టు, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలకు సాంకేతిక సహకారాన్ని అందించాలని కోరారు. సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్ లక్ష్యానికి అనుగుణంగా ఇన్నొవేషన్ పార్కు స్థాపనకు మద్దతునివ్వాలని కోరారు. ఎనర్జీ సెక్టార్‌లో వైవిధ్యమైన టాలెంట్ పూల్‌ను అభివృద్ధి చేయడానికి స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్స్‌లో చేయూతనివ్వాలని కోరారు. రాష్ట్రంలో 3 వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్‌ల (కడప, అనంతపురం, తాడేపల్లిగూడెం) ఏర్పాటుకు సంబంధించి గత ప్రణాళికలను పునఃపరిశీలించి... వాటిని గ్రౌండింగ్ చేసే కార్యక్రమాలను వేగవంతం చేయండి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకించి వైజాగ్, విజయవాడ, తిరుపతి పరిసర ప్రాంతాల్లో స్థలం, ప్రతిభగల యువ నిపుణులు అందుబాటులో ఉన్నారు. 2030నాటికి 78 గిగావాట్ల సోలార్, 35 గిగావాట్ల సోలార్ ఎనర్జీ లక్ష్యంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీలను ఏపీ ప్రభుత్వం ప్రకటించిందని మంత్రి లోకేష్ తెలిపారు.

హిటాచీ ఇండియా ఎండి భరత్ కౌశల్ మాట్లాడుతూ... హిటాచీ ఇండియా రాబోయే నాలుగైదేళ్లలో భారత్‌లో తమ కార్యకలాపాల విస్తరణ, అప్ గ్రేడేషన్, ఎనర్జీ ట్రాన్స్‌మిషన్, ట్రాన్సిషన్ ప్రొడక్ట్ విభాగాల అభివృద్ధికి రూ.2వేల కోట్లు పెట్టుబడి పెట్టాలని భావిస్తోందని వివరించారు. జాన్సన్ కంట్రోల్స్-హిటాచీ ఎయిర్ కండిషనింగ్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి, విజయవాడ, కాకినాడలో బహుళ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించింది. అనంతపురం బొబ్బిలిలో మరో రెండు కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. 2018లో ఆంధ్రప్రదేశ్‌లో మూడు వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్‌లను నిర్మించడానికి హిటాచీ జోసెన్ ఇండియా కాంట్రాక్టులను పొందింది.

ఈ ప్లాంట్‌లను కడప, అనంతపురం, తాడేపల్లిగూడెంలో స్థాపించాలని నిర్ణయించినట్టు చెప్పారు. కంపెనీ సహచరులతో చర్చించి ప్లాంట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రియల్ టైమ్ డేటా అనలిటిక్స్ ద్వారా పబ్లిక్ సర్వీస్ డెలివరీని మెరుగుపరిచే సిస్టమ్‌లను హిటాచీ అభివృద్ధి చేస్తోందని చెప్పారు.

# ఏపీలో డబ్ల్యుటీసీలు!

- గ్లోబల్ చైర్ జాన్ డ్రూకి మంత్రి లోకేష్ ప్రతిపాదన
- పెట్టుబడులతో రాష్ట్రానికి రావాలని ఆహ్వానం



దావోస్ (చైతన్య రథం): వరల్డ్ ట్రేడ్ సెంటర్స్ అసోసియేషన్ గ్లోబల్ చైర్ జాన్ డ్రూతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో వరల్డ్ ట్రేడ్ సెంటర్లను ఏర్పాటు చేయండి. ఆగ్నేయాసియా, మిడిల్ ఈస్ట్ ఆసియాతో భారత మార్కెట్‌ను అనుసంధానించడానికి వీలుగా ఏపీలో ట్రేడ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. డబ్ల్యుటిసీఎ నెట్‌వర్క్, ట్రేడ్ ఈవెంట్‌ల ద్వారా చిన్నతరహా పరిశ్రమలకు గ్లోబల్ మార్కెట్ యాక్సెస్‌ను అందించడానికి సహకారం అందించాలని కోరారు. జాన్ డ్రూ మాట్లాడుతూ.... వాణిజ్యం, పెట్టుబడుల ప్రోత్సాహానికి గ్లోబల్ నెట్‌వర్క్ ఏర్పాటులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో 300 వరల్డ్ ట్రేడ్ సెంటర్లను నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం భారత్‌లో 13 డబ్ల్యుటిసి సెంటర్లు పనిచేస్తుండగా, 7 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మరో 9చోట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలున్నాయి. ఆఫ్రికా, ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికావంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లపై దృష్టి సారించి ప్రపంచ వాణిజ్య నెట్‌వర్క్‌లలో భారతదేశ మార్కెట్‌ను సులభతరం చేయాలని భావిస్తున్నాం. భారతీయ వ్యాపారాలు, అంతర్జాతీయ మార్కెట్ల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ఇండియా బేస్డ్ ట్రేడ్ హబ్‌లను ప్రాంతీయ మార్కెట్‌లకు అనుసంధానించాలని తాము భావిస్తున్నట్టు చెప్పారు. ఏపీలో వరల్డ్ ట్రేడ్ సెంటర్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని జాన్ డ్రూ చెప్పారు.





పూర్తి ప్రతికూల వాతావరణంలో దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు కాలి నడకన వెళ్లిన మంత్రి లోకేష్.

.....................

దావోస్‌లో ప్రస్తుతం మైనస్-7 డిగ్రీలుగా ఉన్న ఉష్ణోగ్రత ఉంది. ఎముకలు కొరికే చలిలో ట్రాఫిక్‌ను అధిగమించి కాలి నడకన నిర్ణీత సమయానికి కాంగ్రెస్ సెంటర్‌కు చేరిన లోకేష్.



# మెడిసిన్ ఫ్రం ద స్కై!

- ఏపీకి సేవలు విస్తరించాలని కోరిన లోకేష్
- డబ్ల్యుఇఎఫ్ హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో భేటీ

దావోస్ (చైతన్య రథం): వరల్డ్ ఎకనమిక్ ఫోరం హెల్త్‌కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో భేటీ అయ్యారు. విజనరీ లీడర్, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు రూపొందించిన స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధునాతన సాంకేతికతతో అనుసంధానించి గ్లోబల్ స్టాండర్డ్స్‌తో అందరికీ ఆరోగ్యం, పోషకాహారం, సంరక్షణ కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వివరించారు. హెల్త్ కేర్ డెలివరీలో ప్రపంచ ప్రమాణాలను సాధించడం, అన్ని ఎఐ -ఎనేబుల్ మెడికల్ హబ్‌లను ఏర్పాటు చేయడం, యూనివర్సల్ వాల్యూ బేస్డ్ హెల్త్ కేర్ అందించడం, పౌరులందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొదించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రపంచంలో బెస్ట్ హెల్త్ కేర్ ప్రొవైడర్‌గా ఏపీని నిలిపేందుకు స్థూల లక్ష్యాలతో బెంచి మార్కులను నిర్ణయించాం. ఆంధ్రప్రదేశ్‌ను హెల్త్ కేర్ టెక్నాలజీ హబ్‌గా మార్చేందుకు డబ్ల్యుఈఎఫ్ తరపున సహకరించాలని కోరారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను సాధించేందుకు ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలని, ప్రపంచస్థాయి ఆరోగ్య ప్రమాణాలకు అవసరమైన శిక్షణా కార్యక్రమాలు చేపట్టేందుకు మద్దతునివ్వాలని కోరారు. క్యాన్సర్, డయాబిటిక్ రెటినోపతివంటి వ్యాధుల నిర్ధారణ కోసం రోగనిర్ధారణ అల్గారిథమ్‌లలో ఏఐ వినియోగానికి భారత్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతివ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడిసిన్ ఫ్రం ద స్కై సేవలను ప్రారంభించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. శ్యామ్ బిషన్ మాట్లాడుతూ... భారత్‌లో మెడిసిన్ ఫ్రం ద స్కై కార్యక్రమాన్ని చేపట్టాలన్న ఆలోచన ఉందని,ఆరోగ్య సంరక్షణ రంగంలో ఏఐ, ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను వినియోగించాలని యోచిస్తున్నట్టు చెబుతూ.. ఏపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూల హామీ ఇచ్చారు.

# పారిశ్రామిక అవసరాల లక్ష్యంగా

# నవీన ఆవిష్కరణలు!

- మేక్ ఏఐ ఫర్ ఇండియా ద్వారా నైపుణ్య శ్రామికశక్తి తయారు
- ఏపీలో రూ.255 కోట్లతో 3 ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు
- డబ్ల్యుఈఎఫ్ విద్యారంగ గవర్నర్ల భేటీలో మంత్రి లోకేష్ ఉద్ఘాటన



దావోస్ (చైతన్య రథం): ప్రపంచవ్యాప్తంగా వేగవంతంగా మార్పు చెందుతున్న సాంకేతికల నేపథ్యంలో పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు ఉండేలా నవీన ఆవిష్కరణలు కోసం విద్యాసంస్థలు, కార్పొరేట్‌ల భాగస్వామ్యంతో పనిచేయాల్సి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అన్నారు. దావోస్ కుర్ పార్కు విలేజ్‌లో జరిగిన ఎడ్యుకేషన్ గవర్నర్ల సమావేశంలో లోకేష్ మాట్లాడారు. సమావేశంలో గ్లోబిస్ యూనివర్సిటీ ఫౌండర్, ప్రెసిడెంట్ యోషితో హెూరి, మాంటెర్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ డేవిడ్ గార్జా (మెక్సికో), పియర్సన్ సిఇఓ ఒమర్ అబోష్ (యుకె), యూనవర్సిటీ కాలేజ్ ఆఫ్ లండన్ ప్రెసిడెంట్ మిచైల్ స్పెన్స్ (యుకె), నెట్ వర్క్ ఫర్ టీచింగ్ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ ప్రెసిడెంట్ జీన్ డానియేల్ లారోక్ (యుఎస్ఎ), కార్నర్ స్టోన్ ఆన్ డిమాండ్ సిఇఓ హిమాన్షు పల్సులే (యుఎస్ఎ), ఈటీఎస్ సిఇఓ అమిక్ సేవక్ (యుఎస్ఎ), ర్వాండా విద్యాశాఖ మంత్రి జోసెఫ్ సెంగిమన, యుఎఇ విద్యాశాఖ మంత్రి సారా అల్ అమిరి పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతికతలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో విద్యారంగం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో విద్యారంగంలో కీలకమైన ప్రాధాన్యతలు, సవాళ్లపై చర్చించడానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఆధ్వర్యాన ఎడ్యుకేషన్ ఇండస్ట్రీకి చెందిన సీఈవోలు, విద్యారంగ నిపుణులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... తాజా అధ్యయనం ప్రకారం వెయ్యికంటే ఎక్కువమంది ఉద్యోగులు కలిగిన 42శాతం సంస్థలు తమ దైనందిన కార్యకలాపాలకు ఏఐని చురుగ్గా వినియోగిస్తున్నాయన్నారు. భారతదేశం (59%), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (58%) మరియు సింగపూర్ (53%), ఏఐ వినియోగంలో అగ్రగామిగా ఉన్నాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల కోసం యునెస్కో ఏఐ కాంపిటెన్సీ ఫ్రేమ్ వర్క్‌లను ప్రవేశపెట్టింది. ఏఐతో సమర్థవంతంగా నిమగ్నమవ్వడానికి అవసరమైన నైపుణ్యాలు, నాలెడ్జి, విలువలతో అభ్యాసకులను సన్నద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

భారత్‌లో స్వయం పేరుతో ప్రపంచంలోనే అతిపెద్ద మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను నిర్వహిస్తున్నాం. విభిన్న సామాజిక, ఆర్థిక నేపథ్యాలుగల అభ్యాసకులకు స్వయంవంటి కార్యక్రమాల ద్వారా నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తున్నాం. 'మేక్ ఏఐ ఫర్ ఇండియా' వంటి కార్యక్రమాలు ఏఐలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని సృష్టించడం, కార్పొరేట్ ప్రతిభ అభివృద్ధి అవసరాలను తీర్చడంపై దృష్టి సారిస్తున్నాయి. భారతదేశంలో ఐదు ఎడ్‌టెక్ యునికార్న్‌లు ఉన్నాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఎడ్ టెక్ సెక్టార్‌లో ఫిజిక్స్ వాలా, లీడ్, ఎరుడిటస్, అప్‌గ్రాడ్, వేదాంతవంటి సంస్థలు స్కిల్ డెవలప్‌మెంట్, కె-12, టెస్ట్ ప్రిపరేషన్‌లకు ఆన్‌లైన్ సర్టిఫికేషన్ సేవలు అందిస్తున్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ శిక్షణకు మద్దతివ్వడానికి, శిక్షణపొందిన ఏఐ వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి 3 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపనకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందన్నారు. ఇందుకోసం 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో రూ.255 కోట్లు కేటాయించామని, ప్రపంచ పోటీతత్వాన్ని పెంచేందుకు స్టెమ్, ఏఐ విద్యపై దృష్టిసారించి, 2047నాటికి 95శాతం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని తయారుచేయాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కుటుంబానికి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ వంటి కార్యక్రమాలకు విద్యారంగ ఆవిష్కరణలు మార్గం సుగమం చేస్తాయని భావిస్తున్నామన్నారు. ఐఐటీ మద్రాస్‌వంటి భాగస్వామ్యం ద్వారా ఏఐ ఆధారిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాయకత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ తన అభ్యాసకులను సిద్ధం చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) మరియు గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్ (జిసిసి) పాలసీ (4.0)ని ఇటీవలే ప్రకటించామని లోకేష్ వివరించారు.

విస్తృత ఉపాధి కల్పన, సౌకర్యవంతమైన వర్క్‌ఫోర్స్ మోడల్‌తో నిరంతర అప్‌స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా రాష్ట్రాన్ని గ్లోబల్ టాలెంట్ హబ్‌గా స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ విధానంలో అధునాతన సాంకేతికతలను ఉపయోగించుకోవడం, డీప్ టెక్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సాంకేతికత పరిష్కారాలను ప్రోత్సహిస్తామని మంత్రి లోకేష్ వివరించారు.

## ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి

**టెమాసెక్ స్ట్రాటజిక్ హెడ్ రవి లాంబాతో మంత్రి లోకేష్ భేటీ**



దావోస్ (చైతన్య రథం): టెమాసెక్ హెూల్డింగ్స్ భారత స్ట్రాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... శరగవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో టెమాసెక్ గ్రూపు అనుబంధ సంస్థ క్యాపిటాల్యాండ్ ద్వారా ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో ఆర్ఈఐటీ మోడల్‌లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నారు. వైజాగ్, తిరుపతి నగరాల్లో కమర్షియల్ స్పేస్ ఏర్పాటు చేయాలని, అనుబంధ సంస్థ సెంబ్ కార్ప్‌తో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు.

వైజాగ్, తిరుపతిలో సెమా టెక్ టెలిమీడియా ద్వారా డేటా సెంటర్లు, డాటా సెంటర్ పార్కుల ఏర్పాటుకు సహకరించండి. ఏపిలో మూడు అతిపెద్ద ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఉన్నాయి. పవర్ ట్రాన్స్‌మిషన్‌ను బలోపేతం చేయడం, గ్రిడ్ స్థిరత్వాన్ని మెరుగుపర్చడం, బ్యాకప్ కోసం సెంబ్ కార్ప్ ఇండియా ద్వారా పెట్టుబడులు పెట్టాలని మంత్రి నారా లోకేష్ కోరారు. రవి లాంబా మాట్లాడుతూ... రాబోయే మూడేళ్లలో భారత ఫైనాన్షియయల్ సర్వీసెస్, హెల్త్ కేర్ రంగాల్లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నామని, 2028 నాటికి క్యాపిటా ల్యాండ్ ద్వారా భారత రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులను రెట్టింపు చేయాలని అనుకుంటున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సానుకూల హామీ ఇచ్చారు.



## ఏపీలో ఐటీ కార్యకలాపాలు ప్రారంభించండి!

**విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో మంత్రి లోకేష్ భేటీ**

దావోస్, (చైతన్యరథం): విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ విప్రో వృద్ధి వ్యూహం, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా ఐటీ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, పునరుత్పాదక శక్తిలో అత్యంత నైపుణ్యం కలిగిన ఐటి వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి నైపుణ్య కార్యక్రమాలపై విప్రోతో సహకరించాలన్నారు. వైజాగ్, విజయవాడలో గ్లోబల్ డెలివరీ కేంద్రాలు, ఆర్అండ్‌డి హబ్‌ల ఏర్పాటును అన్వేషించాలన్నారు. ఇప్పటికే ఏపీలో హెచ్‌సీఎల్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, జోహెూ, డబ్ల్యుఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్, సియంట్ వంటి సంస్థ తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. త్వరలో విశాఖపట్నానికి టీసీఎస్ రానున్న నేపథ్యంలో ప్రస్తుతం ఏపీలో ఐటీ సంస్థలకు పూర్తి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ అందుబాటులో ఉందని మంత్రి లోకేష్ వివరించారు. రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడుతూ రానున్న అయిదేళ్లలో విప్రో జీఈ హెల్త్ కేర్ భారత్‌లో తయారీ, ఆర్అండ్‌డీ రంగాల్లో 8వేల కోట్లు పెట్టుబడి పెట్టబోతోందన్నారు. విప్రో సంస్థ రెండున్నర లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాల్లో గ్లోబల్ ఐటీసేవలను అందిస్తోందన్నారు. రూ.3.5లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటైజేషన్‌తో ఏటా రూ.90వేలకోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తోందని ఎమర్జింగ్ టెక్నాలజీస్, బ్లాక్ చైన్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతున్న ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తిపై బోర్డు సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని రిషద్ ప్రేమ్‌జీ వెల్లడించారు.




## ఏపీలో స్విస్ కంపెనీల కార్యకలాపాలకు సహకారం అందించండి

**స్విస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నికలస్ శామ్యూల్ గగ్గర్‌తో లోకేష్ భేటీ**

దావోస్ (చైతన్య రథం): స్విట్జర్లాండ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నికలస్ శామ్యూల్ గగ్గర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వడేర్‌లో భేటీ అయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్విట్జర్లాండ్ వాణిజ్య సంబంధాలను బలోపేతం చేసుకోవాలని మేం భావిస్తున్నాం. ఏపీలో నెస్లే, రొాషే, నోవార్టిస్, ఎబిబి, క్లారియంట్, హిల్టీ, బుచర్, ఎస్‌టి టెలిమీడియా, ఒసి ఒర్లికావంటి స్విస్ కంపెనీలు కార్యకలాపాలు ప్రారంభించేలా ఆహ్వానించేందుకు మేం ఆసక్తితో ఉన్నాం. వస్త్రాలు, యంత్రాల తయారీ, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు, రైలు విడిభాగాల




తయారీ, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాల తయారీ, ఆర్ అండ్ డి హబ్‌ల ఏర్పాటుకు సహకారం అందించండి. ఏపీ, స్విస్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి మీ సహకారం అవసరం. ఏఐ, ఫార్మా, మెడికల్ డివైస్, స్టార్ట్-అప్‌లు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లలో ఏపీ, స్విట్జర్లాండ్‌లోని విశ్వవిద్యాలయాలను కనెక్ట్ చేయడంలో మీ మద్దతు అవసరమని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. శామ్యూల్ గగ్గర్ మాట్లాడుతూ... ఏపీలో స్విస్ కంపెనీల కార్యకలాపాలకు తమవంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు.

# సామాజిక ప్రయోజనాల కోసం కృత్రిమ మేధ

- అన్నివర్గాలకు ఇంటెలిజెంట్ ఇండస్ట్రీ ప్రయోజనాలు
- ఏపీలో మూడు నాలెడ్జి సిటీలు ఏర్పాటు చేయబోతున్నాం
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి నారా లోకేష్

దావోస్: ప్రపంచవ్యాప్తంగా 26 శాతం గ్లోబల్ కంపెనీలు తమ ఉత్పాదకతను పెంపొందించుకోవడం, నూతన ఆవిష్కరణల కోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగిస్తున్నాయని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. "బిల్డింగ్ ద ఎకో సిస్టమ్ ఫర్ ఇంటెలిజెంట్ ఇండస్ట్రీస్ అనే అంశంపై దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో నిర్వహించిన సదస్సుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సదస్సులో భారత పరిశ్రమల ప్రోత్సహక, వాణిజ్య శాఖ కార్యదర్శి అమర్‌దీప్ సింగ్ భాటియా, జీఎంఆర్ ఇన్‌ఫ్రా కార్పొరేట్ చైర్మన్ గ్రంధి కిరణ్ కుమార్, జీఎస్‌ఎంఏ (యూకే) డైరెక్టర్ జనరల్ వివేక్ బద్రీనాథ్, రోబస్ట్ ఏఐ సీఈవో ఆంటోనీ జూలెస్, పెప్సికో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అథినా కనౌరియా, ఆగరి (యూఎస్‌ఏ) సీఈవో సార్ యోస్కోవిట్జ్ హాజరయ్యారు. సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ కేవలం ఎఫిషియన్సీని పెంచుకోవడానికి మాత్రమే కాకుండా సామాజిక ప్రయోజనాలు, అసమానతలు తగ్గించడం, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ మార్పులను పసిగట్టడం వంటి రంగాల్లో కూడా ఏఐ ఇంటిగ్రేషన్ జరగాలి. ఇంటిలిజెంట్ ఇండస్ట్రీలో ఏఐ వినియోగం ద్వారా అంతర్జాతీతంగా ఉత్పాదకతపరంగా 6.6 ట్రిలియన్లు, వినియోగదారుల నుంచి 9.1 ట్రిలియన్ల ఆదాయ వృద్ధి జరుగుతుందని అంచనాగా ఉంది. ఇది స్థిరమైన, సమ్మిళిత వృద్ధి దిశగా పరిశ్రమలను నడిపించడంలో నాయకత్వ అవసరాన్ని స్పష్టంచేస్తోంది. ఇంటిలిజెంట్ ఇండస్ట్రీ పురోగతిలో వాటాదారులందరికీ ప్రయోజనం చేకూర్చేలా ప్రైవేటు, ప్రభుత్వరంగాలు, విద్యాసంస్థలు, పౌరసమాజాలకు భాగస్వామ్యం కల్పించాలి.

గ్లోబల్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మార్కెట్ 2023లో 515.31 బిలియన్లుగా ఉండగా, 2024కి 621.19 బిలియన్లకు చేరుకుంది. ఇది 2032 నాటికి 2740.46 బిలియన్లకు పెరుగుతందని అంచనాగా ఉంది. 2027 నాటికి భారత ఏఐ మార్కెట్ 17 బిలియన్లకు చేరే అవకాశముంది. తయారీ వంటి రంగాల్లో మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్ విభాగాల్లలో 28 శాతం మేర ఏఐని ఇంటిగ్రేట్ చేసే అవకాశాలు కనిపిస్తు న్నాయి. 4.2 లక్షల ఏఐ వృత్తినిపుణులు కలిగిన భారత్ ప్రపంచంలో రెండో అతిపెద్ద మానవవనరుల



కేంద్రంగా ఆవిర్భవించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ 2030 నాటికి భారత్ 9 లక్షల వైట్ కాలర్, 3.6 మిలియన్ల పరోక్ష ఉద్యోగాలు సృష్టిస్తుందని అంచనా గా ఉంది. ఈ పరిణామం వర్క్ ఫోర్స్‌ను ఛాంపియన్స్‌గా, ఇండస్ట్రీ లీడర్స్‌గా తయారు కావడానికి దోహదపడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కేంద్రప్రభుత్వం నాస్కామ్ భాగస్వామ్యంతో విశాఖప ట్నంలో ఐఓటీ, ఏఐ అభివృద్ధి కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసింది. ఇది డీప్ టెక్ ఆవిష్కరణల్లో గణనీయమైన పురోగతి సాధించింది. గత ఏడాది రాష్ట్రంలో కొత్తగా 8ఎఐ, ఐఓటి స్టార్టప్‌ల కోసం రూ.131 కోట్ల నిధులు పొందాం. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏపీలోని అమరావతి, విశాఖపట్నం, తిరుపతిలో మూడు నాలెడ్జి సిటీలను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో ఏఐ యూనివర్సిటీ, నేషనల్ సెంటర్ ఫర్ ఏఐ, 5 ప్రపంచస్థాయి మల్టీ డిసిప్లినరీ విద్య, పరిశోధన విశ్వవిద్యాలయాలు ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఆంధ్రప్రదేశ్‌ను వరల్డ్ క్లాస్ టెక్ సర్వీసెస్ హబ్‌గా తీర్చి దిద్దాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. విజన్ 2047 మిషన్‌లో భాగంగా ఏఐ, బయో టెక్నాలజీ, క్వాంటమ్ కంప్యూటింగ్‌పై దృష్టి సారించే ప్రధాన డీప్ టెక్ గ్లోబల్ హబ్‌గా ఏపీని నిలబెట్టడానికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నాం. మా విజనరీ లీడర్ చంద్రబాబు థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకు సాగుతున్నాం. ఏపీ ట్రాన్స్‌కోలో ఏఐ అండ్ ఎంఎల్ వినియోగం ద్వారా 15 నిమిషాల వ్యవధిలో విద్యుత్ డిమాండ్ అంచనా వేస్తు న్నాం. విద్యుత్ కొనుగోలు ఖర్చులను తగ్గించడం, గ్రిడ్ నిర్వహణను ఆప్టిమైజ్ చేయడం కోసం ఏఐని వినియోగిస్తున్నాం. విశాఖపట్నంను ఏఐ, టెక్ హబ్‌గా మార్చేందుకు వ్యూహాత్మక పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. గ్లోబల్ సర్వీసెస్, అత్యాధుక ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి గూగుల్ సంస్థతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## సీఆర్డీఏ పరిధిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయండి


### ఎయిరిండియా సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్‌తో మంత్రి లోకేష్ భేటీ

దావోస్, (చైతన్యరథం): ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏడు ఆపరేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా ఈ ఏడాది 52.51 లక్షల ప్యాసింజర్ ట్రాఫిక్ సాధించిందన్నారు. అందుకు అనుగుణంగా విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రాంతీయ (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాల్) హబ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సదుపాయం కల్పించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడమేగాక ఎయిరిండియా కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుందన్నారు. ప్రతిపాదిత హబ్‌తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. దీనివల్ల అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం లభిస్తుందన్నారు. విమానయాన రంగంలో ఆంధ్రప్రదేశ్ స్థానాన్ని బలోపేతం చేస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో సీఆర్డీఏ పరిధిలో దుబాయ్ తరహాలో 3వేల నుంచి 5వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం




ఏర్పాటుచేయాలని కోరారు. ఇక్కడ ఎయిర్ పోర్టు ఏర్పాటు చేస్తే గ్లోబల్ ఏవియేషన్‌లో కీలకపాత్ర వహించడమే గాక ఏపీకి అంతర్జాతీయ ట్రాఫిక్, పెట్టుబడులు లభిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో పైలట్లు, స్టీవార్డెస్, టెక్నికల్ టీం కోసం శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాల న్నారు. గవర్నమెంట్ ఏవియేషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ అంచనా ప్రకారం భారతదేశంలో రానున్న పది సంవత్సరాలలో 20వేల మంది పైలట్లను తయారు చేయాల్సి ఉంటుంది.

ఇప్పటికే ఉన్న పైలట్‌లకు ఉపశమనం కలిగించేలా పైలట్లను తయారు చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్‌లో ఫ్లయింగ్ స్కూల్స్ నెలకొల్పాల ని మంత్రి లోకేష్ కోరారు. ఎయిరిండి యా మేనేజింగ్ డైరెక్టర్ క్యాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ ఎయిరిండియా ఇప్పటికే దేశంలోని ప్రధాన నగరాల్లో ఆపరేషనల్ హబ్స్ కలిగి ఉందని, మరికొన్ని ఇతర నగరాల్లో (మెయింటె నెన్స్, రిపేర్స్, ఓవర్ హాల్) హబ్‌లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నా మన్నారు. ఆపరేషనల్ ఎఫీషియన్సీ పెంచడానికి ఇటీవల బెంగుళూరులో ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించామ న్నారు. ఎయిరిండియా ఫ్లీడ్ అప్ గ్రేడేషన్, అధునిక విమానాలను పరిచయం చేసే ప్రణాళికలు, గ్లోబల్ ఉనికిని బలోపేతం చేయడానికి మౌలిక సదుపాయాలు, సాంకేతికతపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోందన్నా రు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విజ్ఞప్తులపై డైరక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.






## ఏపీలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

### ష్నైడర్ ఎలక్ట్రిక్ సీఈవో దీపక్ శర్మతో మంత్రి లోకేష్ భేటీ

దావోస్ (చైతన్య రథం): ష్నైడర్ ఎలక్ట్రిక్ ఎండి, సీఈవో దీపక్ శర్మతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆసియా పసిఫిక్ దేశాలకు ఆంధ్రప్రదేశ్ గేట్ వేగా ఉంది. సువిశాల తీర ప్రాంతం, 3 ఇండస్ట్రియల్ కారిడార్లు, 20 ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏపీలో నెలకొని ఉన్నాయి. స్థానిక యువతలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించి, నైపుణ్యం కలిగిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఏపిలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2026నాటికి భారత్‌లో రూ.3,200 కోట్లు పెట్టుబడి పెట్టాలన్న ష్నైడర్ ప్రణాళికలో ఏపీని చేర్చాలని కోరారు. పునరుత్పాదక ఇంధన వనరులు, పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా భూసేకరణను సులభతరం చేసేందుకు ఏపి ప్రభుత్వం మద్దతునిస్తుందని హామీనిచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు స్థానిక మ్యానుఫ్యాక్చరర్స్ నుంచి కాంపొనెంట్స్ సోర్సింగ్ చేయడం, స్థానిక సప్లయ్ చైన్ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. విజయవాడ, విశాఖపట్నంవంటి కీలక నగరాల్లో స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల అమలులో భాగంగా ఎలక్ట్రిక్ నైపుణ్యాలను అందించండి. సమర్థవంతమైన పట్టణ ప్రణాళికలు, స్మార్ట్‌గ్రిడ్‌లు, ఐఓటి ఆధారిత సొల్యూషన్స్‌లో ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలన్నారు. పునరుత్పాదకశక్తి, పారిశ్రామిక ఆటోమేషన్‌లో నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేయడం, భవిష్యత్– వర్క్‌ఫోర్స్‌ను రూపొందించడానికి సాంకేతిక సంస్థలు, స్థానిక విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయాలని కోరారు.

ష్నైడర్ ఎలక్ట్రిక్ సీఈవో దీపక్ శర్మ మాట్లాడుతూ... తమ సంస్థ భారత్‌లోని 9 రాష్ట్రాల్లో కార్యకలాపాల విస్తరణకు రూ.3,200 కోట్లు పెట్టుబడి పణాళికలను ఇప్పటికే ప్రకటించింది. దేశంలోని 9 రాష్ట్రాల్లో 1.2 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని జోడించడం కూడా ష్నైడర్ ప్రణాళికలో భాగంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై కంపెనీ సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని దీపక్ శర్మ సానుకూలంగా స్పందించారు.

# హెల్త్ కేర్, రియల్ ఎస్టేట్, ఏఐ
# స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టండి

## యాక్సెస్ హెల్త్ కేర్ సీఈవో అనురాగ్ జైన్‌తో మంత్రి లోకేష్ భేటీ



దావోస్ (చైతన్య రథం): యాక్సెస్ హెల్త్ కేర్ సీఈవో అనురాగ్ జైన్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... ఏపీలో ఆపరేషనల్ ఎఫిషియెన్సీ, పేషెంట్ ఫలితాలను మెరుగుపరచడానికి ప్రాసెస్ ఆటోమేషన్ సొల్యూషన్‌లను అమలు చేయడానికి ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్‌లో హెల్త్‌కేర్, ఏఐ, రోబోటిక్స్ స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టండి. రాష్ట్రంలో క్రికెట్, ఇతర స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడానికి, ముఖ్యంగా యువత ప్రోత్సాహానికి మీ అనుబంధ సంస్థ అనురాగ్ జైన్ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించండి. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, రియల్ ఎస్టేట్‌లో హిల్ వుడ్ తరహా పెట్టుబడులు పెట్టండి. ఇండస్ట్రియల్ పార్క్లు, ప్లగ్-ఎన్-ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, (ఐటి పార్క్లు ఆర్ఈఐటీ మోడల్ ద్వారా ఇండస్ట్రియల్ క్లస్టర్‌లలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయండి. పురోగతిలో ఉన్న మచిలీపట్నం ఓడరేవులో కంటైనర్ టెర్మినల్‌గా అభివృద్ధి చేయండి. మచిలీపట్నం ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతంలో (చెన్నై, వైజాగ్ ఓడరేవుల మధ్య) వ్యూహాత్మక కేంద్రంగా ఉంది. ఇది దేశీయ, అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు సులభంగా యాక్సెస్‌ను అందిస్తుంది. విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరువంటి ప్రధాన ఆర్థిక కేంద్రాలకు దగ్గరగా సాఫీగా కార్గో తరలింపును నిర్ధారిస్తుంది.

వ్యవసాయ, ఆక్వాకల్చర్ జోన్‌లకు దగ్గరగా ఉండి, బియ్యం, పండ్లు, చేపల కంటైనర్ ఎగుమతులకు అనువైనదని మంత్రి లోకేష్ వివరించారు. యాక్సెస్ హెల్త్ కేర్ సీఈవో అనురాగ్ శర్మ మాట్లాడుతూ... తమ సంస్థ ఏఐ, రోబోటిక్స్, రియల్ ఎస్టేట్, మొబిలిటీ తదితర రంగాల్లో 50కిపైగా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్టు చెప్పారు. కరోనా సమయంలో అమెరికా, భారత్‌లలో రూ.6కోట్ల భోజనాన్ని అందజేశామని చెప్పారు. ఏపి ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



# ఎటుచూసినా లోకేష్!


(మొదటి పేజీ తరువాయి)

నెలకొల్పాల్సిందిగా ప్రతిపాదించారు. మరోపక్క వరల్డ్ ఎకనమిక్ ఫోరం హెల్త్ కేర్ హెడ్ శ్యామ్ బిషన్‌తో సమావేశమై 'మెడిసిన్ ఫ్రం ద స్కై' సేవలు ఏపీకి విస్తరించాలని ప్రతిపాదిస్తూనే.. టెమాసెక్ హోల్డింగ్స్ భారత స్ట్రాటజిక్ ఇనిషియేటివ్ హెడ్ రవి లాంబాతో సమావేశమై ఇండస్ట్రియల్ పార్కులు, డాటా సెంటర్లు నెలకొల్పేందుకు పెట్టుబడులతో రావాలని ఆహ్వానించారు. ఏపీలో ఐటీ కార్యకలాపాలు విస్తరించాలని ఆహ్వానిస్తూ విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీని ఆహ్వానించారు. గేట్స్ ఫౌండేషన్ కార్యక్రమాలకు ఏపీని గేట్‌వేగా చేయమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి బిల్‌గేట్స్‌తో భేటీ అయిన లోకేష్.. ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ క్యాంప్‌బెల్ విల్సన్‌తో సమావేశమై ఏపీ సీఆర్డీఏ పరిధిలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఆలోచన చేయాలని ప్రతిపాదించారు. ష్నైడర్ ఎలక్ట్రిక్ ఎండి, సీఈవో దీపక్ శర్మతో జరిపిన భేటీలో ఏపీలో ఆర్ అండ్ డి కేంద్రాన్ని నెలకొల్పాలని ఇన్వైట్ చేసిన లోకేష్.. స్విట్జర్లాండ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ నికలస్ శామ్యూల్ గగ్గర్‌తో సమావేశమై ఏపీలో స్విస్ కంపెనీల కార్యకలాపాలకు సహకరించాలని రిక్వెస్ట్ చేశారు. యాక్సెస్ హెల్త్ కేర్ సీఈవో అనురాగ్ జైన్‌తో మరోచోట సమావేశమై హెల్త్ కేర్, రియల్ ఎస్టేట్, ఏఐ స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. అలాగే, సింగపూర్ వర్సిటీ ఈడి మాథ్యూ ఉక్ చాంగ్‌తో భేటీ అయిన లోకేష్ ఏపీ వర్సిటీలతో కలసి పరిశోధనలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మూడో రోజు మరింత దూకుడు ప్రదర్శించిన లోకేష్ –భవిష్యత్‌లో భారీ పెట్టుబడులను రాష్ట్రానికి తెచ్చేందుకు బలమైన బాటలు వేయడం గమనార్హం!


రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే అంశాన్ని చక్కబెడుతూనే.. 'షేపింగ్ ద ఫ్యూచర్ నెక్స్ట్ జెన్ ఏఐ –ఇన్నొవేషన్ హబ్, డాటా ఫ్యాక్టరీ అండ్ ఏఐ యూనివర్సిటీ' అంశంపై దావోస్ బెల్వడేర్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పరిశీలనాత్మక చర్చకు తెరలేపారు. భవిష్యత్ మొత్తం ఏఐదేనంటూ సూత్రీకరించిన లోకేష్.. 2032నాటికి 2.74 ట్రిలియన్లకు మార్కెట్ చేరనుందన్న మెకన్సీ అండ్ గార్టర్ నివేదికపై మాట్లాడారు. మరోపక్క కుర్ పార్కు విలేజ్‌లో జరిగిన ఎడ్యుకేషన్ గవర్నర్ల సమావేశంలో పారిశ్రామిక అవసరాలే లక్ష్యంగా నవీన ఆవిష్కరణలు సాగాలని పిలుపునిచ్చారు. మేక్ ఏఐ ఫర్ ఇండియా ద్వారా శ్రామికశక్తిని ఉత్పత్తి చేస్తున్నామన్నారు. లోకేష్ వేగానికి దావోస్ దాసోహమంటోంది.!

## ఏపీ వర్సిటీలతో కలసి
# పరిశోధనలకు సహకరించండి

### సింగపూర్ వర్సిటీ ఈడి మాథ్యూ ఉక్ చాంగ్‌తో లోకేష్ భేటీ



దావోస్ (చైతన్య రథం): నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మాథ్యూ ఉక్ చాంగ్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని వర్శిటీలతో కలసి పరిశోధనా కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. వ్యవసాయం, బయోటెక్నాలజీ, ఇతర స్థిరమైన పద్ధతులకు సంబంధించిన ప్రాజెక్టులపై సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ విశ్వవిద్యాలయాలతో కలసి రాష్ట్రంలో ఉమ్మడి పరిశోధన ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. 'స్థానిక పరిశోధకులు, విద్యార్థుల కోసం సింథటిక్ బయాలజీలో శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లను నిర్వహించండి. స్థానిక బయోటెక్ కంపెనీలు, ఎన్సీఈబీ భాగస్వామి నెట్‌వర్క్ మధ్య సహకారాన్ని సులభతరం చేయండి. ఏపీ మెడ్‌టెక్ జోన్‌కు సమీపంలో ఇన్నొవేషన్ హబ్, ఆర్ అండ్ డి క్లస్టర్‌ను ఏర్పాటు చేయడానికి నాలెడ్జ్ సపోర్ట్ అందించాలని మంత్రి లోకేష్ కోరారు. ప్రపంచవ్యాప్తంగా బయో ఇంజనీరింగ్ అనుసంధానించే గ్లోబల్ బయోఫౌండ్రీ అలయెన్స్‌వంటి కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఇంపీరియల్ కాలేజీ ఆఫ్ లండన్, ఇంజనీరింగ్ బయాలజీ రీసెర్చి కన్సార్టియం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాండర్డ్ అండ్ టెక్నాలజీలతో కలసి పనిచేస్తున్నట్టు తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఉక్ చాంగ్ తెలిపారు.



# బలీయమైన దీక్షతో 'యువగళం'



ఎన్నో ఉద్యమాలు చూసా.. అధ్యయనం చేశా... అందులో నాయకులు పుట్టుకొస్తారు. నారా లోకేష్ సాంప్రదాయ నాయకులైనప్పటికీ పాదయాత్ర తన ప్రతిభాపాటవాలను అద్భుతమైన రీతిలో పెంపొందించుకున్నారు. అధికారపక్షం ఎన్ని రకాలుగా ఇబ్బందులు, అడ్డంకులు సృష్టించినా.. తనపై వైసీపీ సోషల్ మీడియాలో ట్రోల్ చేసినా.. తన అకుంఠిత దీక్షతో ముందుకెళ్లి తన పాదయాత్రను దిగ్విజయం చేశారు నారా లోకేష్. ఆగర్భ శ్రీమంతులు తన తాత, తన నాన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ చాలా సాదాసీదాగా అందరితో కలుపుకొని ముందుకెళ్లే మనస్తత్వం కలిగినవారు లోకేష్. నారా లోకేష్ ఆగర్భ శ్రీమంతుడు. రాజకీయాలు చేయాల్సిన అవసరం ఆయనకు లేదు. అయినప్పటికీ ప్రజల పడుతున్న బాధలను చూసి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. నా రాజకీయ జీవితంలో అనేకమంది నాయకులను, పాదయాత్రలను చూశాను. అధ్యయనం చేశాను. కనిపించిన సమస్యలు మాత్రమే గమనించుకొని ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్య పరిష్కారం కోసం ప్రయత్నించేవారు. అయితే లోకేష్ పాదయాత్ర ఒక వినూత్నమైన ఆలోచనతో పురుడు పోసుకుని.. పాదయాత్ర అంటే ఈవిధంగా ఉండాలని భవిష్యత్ తరాలు గుర్తుపెట్టుకోవాలని ఆశించి..ప్రతి వంద కిలో మీటర్లకు ఒక భరోసానిస్తూ.. వివిధ వర్గాల ప్రజల నుంచి వస్తున్న విజ్ఞాపనలను స్వీకరించి.. తన పరిధిలో అయ్యేటటువంటి వాటిని అక్కడే పరిష్కరించి.. పరిష్కరించలేనటువంటి సమస్యలను ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిష్కరిస్తానని వాగ్దానం చేస్తూ ముందుకెళ్లే వారు. పరిష్కరించలేని వాటినీ స్వీకరించి.. పరిష్కరించడానికి అనుసరించే పద్ధతిని మొట్టమొదటి సారిగా లోకేష్ పాదయాత్రల్లోనే చూశా. లోకేష్ సుదీర్ఘ పాదయాత్రలో ఆయనకు ఆయనే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని.. వజ్రం మకుటంలా తననుతాను తీర్చిదిద్దుకున్నారు.వారసత్వ రాజకీయాల జోలికి వెళ్లకుండా తనకు తాను నిరూపించు కొని.. ప్రజల దగ్గర మన్నన పొందిన వ్యక్తిత్వం లోకేష్‌ది. తన పాదయాత్రతో రాష్ట్రంలో 100 శాతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని తన కార్యకర్తలకు, తన వారికి భరోసా కల్పిస్తూ కార్యకర్తలకు అండగా ఉన్నానని వారిలో ధైర్యం నింపుతూ ముందుకెళ్లారు.



**- గురుజాల మాల్యాద్రి,**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి,
చైర్మన్, తెలుగుదేశం నాలెడ్జ్ సెంటర్.

చైతన్యరథం

నిరుద్యోగులకు

# జోగి అనుచరుడి టోకరా

- ఉద్యోగం ఇప్పిస్తానని రూ.16 లక్షలతో మోసం
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి గోడు
- అర్జీలు స్వీకరించిన మంత్రి కొలుసు పార్థసారథి

మంగళగిరి (చైతన్యరథం): మాజీ మంత్రి జోగి రమేష్‌కు అత్యంత సన్నిహితుడైన మోర్ల మహీధర్ హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లో తనకు ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.16 లక్షలు తీసుకుని తనను మోసం చేశాడని కృష్ణా జిల్లా మోపిదేవి మండలం ఉత్తర చిరు వోలు లంక గ్రామానికి చెందిన ఉప్పాల అనిల్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజా వినతుల కార్యక్రమంలో ఈ మేరకు ఫిర్యాదు చేశాడు. తననే కాకుండా జోగి రమేష్ పేరు చెప్పుకుని చాలామంది నిరుద్యోగులను ఉద్యోగాల పేరుతో వంచించాడని తెలిపారు. అతనిపై చర్యలు తీసుకోవాలని గత ప్రభు త్వంలో పోలీసులను ఆశ్రయిస్తే కేసు తీసుకోలేదని తెలిపాడు. మహీధర్‌పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అర్జీలు స్వీకరించారు.

బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఫాలోవర్ అయిన వజ్రా సాగర్‌రెడ్డి అనే వ్యక్తి తాను హెడీఎఫ్‌సీ బ్యాంకులో పనిచేస్తున్నానని చెప్పి తమకు బ్యాంకులో రుణం ఇప్పిస్తామని నమ్మించి మోసగించాడని గుంటూరు కు చెందిన గంజరపల్లి చిన్నయ్య వాపోయాడు. ముందుగా ప్రొసెసింగ్ ఫీజు కట్టాలని చెప్పి బ్యాంకులో డబ్బును కొట్టేశాడని.. అతనిపై చర్య తీసు కుని తమ డబ్బు ఇప్పించాలని వినతిపత్రం అందజేశాడు.

తమకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకుండా తనపై, తన కుమార్తెపై అసభ్యంగా ప్రవర్తించిన విడేకుల కృష్ణారావుపై కేసుపెడితే పోలీసులు ఎటువంటి చర్యలు తీసు కోలేదని పల్నాడు జిల్లా నరసరావు పేట మండలానికి చెందిన శ్రీలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినందుకు తమ ఇంటికి మనుషులను తీసుకువచ్చి బెదిరిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

తమ స్థలానికి పచ్చల సురేష్ అనే వ్యక్తి ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి స్థలం చుట్టూ ఉన్న కంచెను కూల్చి ఇంటిని పడేశాడని పల్నాడు జిల్లా అమరా వతి మండలం ధరణికోటకు చెందిన ఈదులమూడి దయమ్మ ఫిర్యాదు చేసింది. దీనిపై విచారించి అతనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేసింది.

భీమవరం కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న బి.నారాయణరెడ్డి అనే వ్యక్తి ఉద్యోగం ఇప్పిస్తానని రూ.9.50 లక్షలు తీసుకుని తనను మోసం చేశాడని గుంటూరు జిల్లా మంగళగిరి మండలం తాడేపల్లికి చెందిన కె.ఎస్.ప్రియ ఫిర్యాదు చేసింది. అతనిపై చర్యలు తీసుకుని తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని వేడుకుంది.

పల్నాడు జిల్లా అమరావతిలో తాము 2006లో 2 సెంట్ల స్థలం కొనుగోలు చేసి అందులో రెకుల షేడ్ వేసి అద్దెకు ఇవ్వగా అద్దెకు తీసుకున్న వ్యక్తి అద్దె ఇవ్వకుండా ఇంటిని ఖాళీ చేయకుండా కబ్జా



చేసేందుకు కుట్ర చేస్తున్నాడని బండారు సూర్యాదేవి అనే మహిళ ఫిర్యాదు చేసింది. కబ్జా చేసేందుకు యత్నిస్తున్న షేక్ మస్తానవలిపై చర్యలు తీసుకుని ఇంటి ఖాళీ చేయించాల్సిందిగా కోరారు.

తమ వద్ద మొక్కజొన్న పంటను గవర్నమెంట్ టీచర్ చిన్నం సురేష్ అనే వ్యక్తి కొనుగోలు చేసి పంట డబ్బులు ఇవ్వమంటే ఇవ్వకుండా ఉద్దేశపూర్వకంగా ఎగ్గొట్టేందుకు ఇబ్బంది పెడుతున్నాడని బాపట్ల జిల్లా వేమూరు మండలం చంపాడు గ్రామానికి చెందిన కేసాని సాంబశివరావు ఫిర్యాదు చేశాడు. అతని నుంచి డబ్బులు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు.

వైసీపీ నేతలు అక్రమంగా ప్రభుత్వం స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా అందులో రూములు కట్టి అద్దెలకు ఇస్తున్నారని నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన వెంకట రమణయ్య ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలని గతంలో ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఆ అక్రమ నిర్మాణాలను తొలగించాలని చెప్పినా నేటికీ అధికారులు పట్టించుకోలేదని తెలిపారు.

గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేతో తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన భూమిని మరొకరి పేరుపైకి మార్చారని దాన్ని సరిచేసి తమ భూ సమస్యను పరిష్క రించాలని విజయనగరం జిల్లా భోగాపురం మండలం దివసపాలెం గ్రామానికి చెందిన ధర్మాల అప్పారావు విజ్ఞప్తి చేశారు.







# అనకాపల్లిని అగ్రస్థానంలో నిలబెడతా: మంత్రి కొల్లు

- అభివృద్ధికి కేంద్రంగా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతాం
- పోలవరం ఎడమకాలువతో ఉమ్మడి విశాఖ సస్యశ్యామలం
- ఉత్తరాంధ్ర మకుటం స్టీల్ ప్లాంటు సంరక్షణ ఘనత కూటమిదే
- గోవాడ షుగర్ ఫ్యాక్టరీని ఆదుకునేందుకు సీఎంతో మాట్లాడతా
- ప్రధాని పర్యటనలో రూ.2 లక్షల కోట్లతో పనులు హర్షణీయం
- అనకాపల్లి కేంద్రంగా రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీకి శ్రీకారం

అనకాపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లాను అభివృద్ధికి కేంద్రంగా, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా చోడవరం నియోజకవర్గంలో బుధవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. చోడవరం నియోజకవర్గంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీని పరిశీలించారు. ఫ్యాక్టరీ మొత్తం కలియ తిరిగి ఉత్పత్తి సహా అన్ని విభాగాలను పరిశీలించారు. చెరకు రైతులు, ఫ్యాక్టరీ కార్మికుల తో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి జిల్లాను ఒక యూనిట్‌గా అభివృద్ధి చేసే లా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఉత్తరాంధ్రకు తలమానికంగా నిలిచే విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం నుంచి రూ.11,440 కోట్లు సాధించాం. అదే స్ఫూర్తి తో సహకార రంగంలో చరిత్ర సృష్టించిన గోవాడ షుగర్ పరిశ్రమను కాపాడుకుంటామ ని చెప్పారు. అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా చోడవరం నుండే అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఇబ్బందులను పరిశీలించిన తర్వాత పంచదార తయారీ లాభదాయకం కాదని, ప్రత్యామ్నాయ పంటలు, ప్రత్యామ్నాయ ఉత్ప త్తులకు శ్రీకారం చుట్టేందుకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం నుంచి అందిస్తామని చెప్పారు. అదే సమయంలో ఫ్యాక్టరీ వ్యర్థాలతో సంవత్సరం పొడవునా విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఏర్పాటు చేస్తామని, ఆ దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారు.అనంతరం చోడవరం నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను



పరిశీలించారు. చోడవరం మండల తహసీల్దార్ కార్యాలయం, సబ్ జైల్, రైతు బజార్, కోర్టు భవనాలను పరిశీలించారు. ఐదేళ్ల క్రితం సుమారు రూ.1.60 కోట్లతో నిర్మాణాలు చేపట్టగా గత ఐదేళ్లు ఎక్కడ గొంగళి అక్కడే అన్నట్లుగా పనులు పాడు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ కూటమి అధికారంలోకి రాగానే పనులు మొదలు పెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే నిలిచిపోయిన అన్ని పనులను పూర్తి చేసి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి చేసేది ఎవరో, విధ్వంసం చేసేది ఎవరో స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. జగన్‌రెడ్డి, వారి ముఠా ఎన్ని కుట్రలు చేసినా ఎన్ని నిందలు వేసిన ఎన్ని డ్రామాలాడిన రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేది కూటం ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఈ జిల్లాను అభివృద్ధి లో మిగిలిన జిల్లాలతో పోటీ పడేలా చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటనలో అనకాపల్లి జిల్లాలో రూ.1.80 లక్షల కోట్లతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. తద్వారా జిల్లాలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీగా కల్పించే అవకాశం దక్కిందన్నారు. అదే సమయంలో బల్క్ డ్రగ్ పార్క్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. దాదాపు మైనస్ 7 డిగ్రీల చలిలో ముఖ్యమంత్రి చంద్ర బాబు విదేశాల్లో పర్యటించి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని మనం కూడా అంతకు మించి శ్రమించాలని సూచించారు. ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కూడా మన అనకాపల్లిలో ఏర్పాటు చేసేలా దావోస్‌లో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రలోని నదులను అనుసంధానించేందుకు శ్రీకారం చుట్టాం. అనకాపల్లి జిల్లాలో ఉపాధి హామీ, పంచాయతీరాజ్ కింద సుమారు 1200 పనులకు శ్రీకారం చుట్టామని, అందులో 65 శాతం పనులు పూర్తి చేయడం ఆనందంగా ఉందన్నారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.172 కోట్లు, లేబర్ కాంపోనెంట్ కింద రూ.294 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అదే సమయంలో సీసీ రోడ్లు, కాంపౌండ్ వాల్స్, హార్టీ కల్చర్, సెరీ కల్చర్ పనులు కూడా వేగవంతం చేశామని తెలిపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకానికి ఆరు నెలల్లోనే రూ.600 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ప్రతి నెలా పెన్షన్లను ఒకటో తేదీనే ఇళ్ల వద్ద అందిస్తున్నాం. ఉచిత గ్యాస్ పథకాన్ని కూడా ప్రారంభించాం. త్వరలోనే తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి వంటి పథకాలను కూడా ప్రారంభించనున్నామని తెలిపారు. వచ్చే ఏప్రిల్‌లో మత్స్యకారులకు వేట నిషేధ భృతి కింద రూ.20 వేలు అందించనున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. నేడు చంద్రబాబు విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించుకుంటాం. కేంద్రం నుంచి కూడా కావాల్సిన స్థాయిలో నిధులు తెచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. స్థానిక రైతులకు ప్రోత్సాహం ఇచ్చేలా డెయిరీ ఇతర రంగాలను ప్రోత్సహించబోతున్నామని, అందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు సత్యన్నారాయణమూర్తి, పంచకర్ల రమేశ్, సుందరపు విజయ్‌కుమార్, హౌసిం గ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, పీలా గోవింద్ సత్యన్నారాయణ, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుద్ధగయను సందర్శించిన స్పీకర్ అయ్యన్న

**- బోధి వృక్షం కింద ధ్యానంతో అనుభూతి**

**- పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ**

బుద్ధగయ(చైతన్యరథం): స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుతో పాటు సతీమణి పద్మావతి, డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణంరాజు, ఆయన సతీమణి బుధవారం బీహా ర్ రాష్ట్రంలోని ప్రసిద్ధ బుద్ధగయ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రపంచ ప్రసిద్ధ మహాబోధి ఆలయం ప్రాంగణం లో పర్యటించి దైవిక ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు. మహాబోధి ఆలయం బుద్ధిజం చరిత్రలో అత్యంత ప్రధానమైన ప్రదేశంగా గుర్తింపుపొందింది. ఈ ప్రాంతంలోనే బుద్ధుడు బోధి వృక్షం కింద ధ్యానం చేసి జ్ఞానోదయం పొందారు. ఈ వృ క్షం బుద్ధిజం ఉద్భవానికి చిహ్నంగా నిలుస్తోంది. మహాబోధి ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు బోధి వృక్షం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాబోధి ఆలయం వంటి ప్రదేశాలు భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటుతున్నా యి. ఇక్కడి వాతావరణం మనసుకు అమితానందాన్ని అందిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. బోధి వృక్షం కింద కొన్ని క్షణాలు గడిపి ధ్యానం చేశారు. మహాబోధి ఆలయం ప్రాముఖ్యత గురించి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ ఉన్నారు.





## జీఏడీ ముఖ్యకార్యదర్శిగా ముకేశ్‌కుమార్ మీనా బాధ్యతలు



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ(పొలిటికల్), జీఏడీ సేవ లు ముఖ్య కార్యదర్శిగా ముకేశ్‌కుమార్ మీనా బుధవారం సచివాలయం మొదటి భవనంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న మీనాను జీఏడీ ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేయడంతో ఆయన ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా కూడా ఆయన అదనపు బాధ్యతలు నిర్వ ర్తిస్తారు. ఈ సందర్భంగా పలువురు జీఏడీ, సచివాలయ అధికారులు, ఉద్యోగులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

### పురపాలక పట్టణాభివృద్ధి సీఎస్‌గా సురేష్‌కుమార్



రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎస్.సురేష్‌కుమార్ బుధవారం సచివాలయం రెండవ భవనంలో బాధ్య తలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేయగా ఐఅండ్ఐ ముఖ్య కార్యదర్శిగా ఉన్న సురేష్ కుమార్‌ను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శిగా బదిలీ చేయడంతో ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆ శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, సచివాలయ అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మైనారిటీల ఆర్థికాభివృద్ధికి రాయితీ రుణాలు

- **49218 మంది లబ్ధిదారులకు చేయూత**
- **2024-2025కు రూ.326 కోట్లు మంజూరు**
- **రాష్ట్ర ప్రభుత్వ రాయితీ రూ.152.50 కోట్లు**
- **బ్యాంకుల ద్వారా మిగతా 50 శాతం జమ**
- **నైపుణ్య శిక్షణ ఉపాధికి రూ.21.07 కోట్లు**
- **మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు**
- **న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా చిత్తశు ద్ధితో వారి ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. 2024-2025 ఆర్థిక సంవ త్సరానికి అర్హత కలిగిన మైనార్టీలకు స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన కోసం రూ.326 కోట్లు ఖర్చు చేసేందుకు క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని ఒక ప్రకటనలో వెల్లడించారు. మైనార్టీలకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం తరపున రూ. 152.50 కోట్లు వెచ్చించేందుకు పాలనాపరమైన అనుమతులను జారీ చేస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. మరో 50 శాతం రూ.152.50 కోట్లు రుణ మొత్తాన్ని బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు అదనంగా రూ.21.07 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా రాయితీ రుణాలను 19,790 మందికి, నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పన ద్వారా 29,428 మందికి మొత్తం లబ్ధిదారులు 49,218 మంది ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

### కేటగిరీల వారీగా రాయితీ రుణాలు

మైనార్టీల సంక్షేమ, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వార్షిక రాయితీ రుణ మంజూరు ప్రణాళికలో కేటగిరీల వారీగా రుణాలను మంజూరు చేయ బోతున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి కింద 19,790 మంది లబ్ధిదారులకు వారు ఏర్పాటు చేసుకునే యూనిట్ల వారిగా మూడు విభాగాలుగా గుర్తించి రుణాలు అందిం చడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 15,000 మంది లబ్ధిదారులకు రూ.లక్ష లోపు రుణం, 3040 మంది లబ్ధిదారులకు రూ.లక్ష నుంచి రూ.3 లక్షలు, 1525 మంది లబ్ధిదారులకు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలు, 225 మంది లబ్ధిదారులకు రూ.8లక్షలు రుణం అందించను న్నట్లు తెలిపారు. ప్రతి స్కీమ్‌లో కనీసం 40 శాతం మహిళలకు చోటు కల్పిస్తారు. రూ.లక్ష లోపు రుణాలు మంజూరులో కిరాణా, పాన్, చికెన్, మటన్, పండ్లు, కూరగాయలు స్టాల్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ రిపేర్ వర్క్స్, సైకిల్ షాప్ తదితర యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇస్తారు. రూ.లక్ష నుంచి రూ.3 లక్షల లోపు ఏసీ, ఫ్రిడ్జ్ రిపేర్, ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్, బ్యాటరీ సర్వీసింగ్, సెల్‌ఫోన్ రిపేర్స్, మటన్, చికెన్ షాపులు, చెప్పుల షాపులు, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీ పార్లర్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందిస్తారు. రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆటోమొబైల్ సెక్టార్, ట్రాన్స్ పోర్టు సెక్టార్, ఫ్యాబ్రికేషన్ సెక్టార్ తదితర యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే వారికి మండల కేంద్రాలు, పురపాలక, నగరపాలక కేంద్రాలలో ఉన్న వారికి జనరిక్ మందుల దుకాణాలు, ఆటోమొబైల్ యూనిట్లు, ఫిట్‌నెస్ సెంటర్లు తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకున్నందుకు రూ.8 లక్షలు రాయితీ రుణం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.



మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా 25,000 మందికి, మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కింద టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాష న్ డిజైనింగ్ తదితర వాటిల్లో 3,428 మందికి, మైనార్టీ ఎంపవర్‌మెంట్ కింద ఆటోమొబైల్ సెక్టార్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరపీ తదితర వాటిల్లో 1000 మంది మైనార్టీలకు కలిపి మొత్తం 29,428 మందికి శిక్షణ ఇవ్వబోతున్నటు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృ త్వంలో చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి అప్పటి పాలకులు తూట్లు పొడిచారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి న 6 నెలల కాలంలోనే సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిన పెడుతూ సమస్యల పరి ష్కారానికి వేగవంతంగా కృషిచేస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులకు అనుగుణంగా వార్షిక ప్రణాళిక ప్రకారం నిధుల మంజూ రు, ఆర్థిక చేయూతకు రాయితీ రుణాలు, మైనార్టీల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

# మా సమస్యలు పరిష్కరించండి

**- మంత్రి గొట్టిపాటితో తెలుగునాడు కార్మిక సంఘం నేతల భేటీ**



అమరావతి, (చైతన్యరథం): తమ సమస్యలు పరిష్కరించాలని తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం నేతలు మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను కోరారు. సచివాలయంలో బుధవారం జరిగిన భేటీ సందర్భంగా పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సచివాలయాల పరిధిలో ఉన్న సుమారు 7,400 మంది గ్రేడ్ 2 జూనియర్ లైన్‌మెన్‌లను విద్యుత్ శాఖలో విలీనం చేయడంతో పాటు నాలుగు డిస్కంలను ట్రాన్స్‌కో పరిధిలోకి తీసుకురావాలని సంఘం నేతలు కోరారు. అదేవిధంగా విద్యుత్‌శాఖలోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా శాఖాపరంగానే జీతాలు అందించాలన్నారు. పని ఒత్తిడిని అధిగమించే విధంగా ఉద్యోగులకు విధులు కేటాయింపు జరగాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధుల నుంచి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్‌కు గత ప్రభుత్వం చెల్లించిన రూ.25,000 కోట్లను కూడా తిరిగి సంస్థ ఖాతాలో జమ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వీటితో పాటు కొన్ని శాఖాపరమైన సమస్యలను కూడా పరిష్కరించాలని మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకెళ్లారు. తెలుగునాడు కార్మిక సంఘం నేతల సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని కార్మిక సంఘం నేతలకు మంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్‌శాఖకు చెందిన ఉద్యోగులు తుపానులు, వరదలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో వెలకట్టలేని సేవలు చేశారని వారిని అభినందించారు. గత ఎన్నికల సమయంలోనూ విద్యుత్ శాఖ ఉద్యోగులు మంచిగా విధులు నిర్వహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పర్వతనేని సాంబశివరావు, ఎమ్ శ్రీరామమూర్తి, వెంకటేశ్వరరావుతోపాటు పలువురు నేతలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆక్వా రైతులకు మంత్రి గొట్టిపాటి హామీ

**సమస్యల పరిష్కారంపై సానుకూల స్పందన**

అమరావతి, (చైతన్యరథం): అధికలోడ్‌తో పాటు ట్రాన్స్ ఫార్మర్ రుసుములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలంటూ పలువురు ఆక్వా రైతులు కోరారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను బుధవారం సచివాలయంలో కలిశారు. తమ సమస్యలను మంత్రికి వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కామిరెడ్డి ఈశ్వరరావు, డీవీవీఎస్ చౌదరితో పాటు పలువురు ఆక్వా రైతులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాలో మోడల్ సోలార్ గ్రామాలు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం

- కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలి
- పీఎం సూర్యఘర్‌పై అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ భవనాలపైనా రూఫ్‌టాప్‌లు అమర్చాలి
- విద్యుత్ బిల్లుల పొదుపునకు చర్యలు చేపట్టాలి
- వ్యవసాయంలోనూ సోలార్ విద్యుత్ పంపుసెట్లు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, ప్రధానమంత్రి-కుసుమ్ పథకాలకు సంబంధించి బుధవా రం సచివాలయంలో ప్రథమ రాష్ట్రస్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో నివాస గృహాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని జాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ, రాష్ట్రస్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేష న్ ఏజెన్సీలు అమలు చేస్తాయని తెలిపారు. ఈ పథకం కింద డిస్కమ్‌లు తమ ప్రాంతా ల్లో రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు.

### పైలెట్ ప్రాజెక్టుగా మోడల్ సోలార్ గ్రామాలు

చిత్తూరు జిల్లా కుప్పం మండలం నడిమూరు గ్రామం, తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లె గ్రామాలను మోడల్ సోలార్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు నూరు శాతం సోలారైజేషన్‌కు ప్రభుత్వం ప్రతిపాదించిందని వెల్లడించారు. అంతేగాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాల్లో 5 గ్రామాలను ఈ విధంగా మోడల్ సోలార్ గ్రామాలుగా పైలెట్ ప్రాజెక్టు కింద తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద 2 కిలోవాట్ సామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అద నపు సిస్టమ్ ఖర్చులో 40 శాతం సబ్సిడీని, 3 కిలోవాట్ వరకూ 78 వేల రూపాయల వరకూ కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా అందిస్తుందని తెలిపారు. దరఖాస్తుదారు సోలార్ ప్యానెళ్లను అమర్చుకోడానికి అనువైన పైకప్పు ఉన్న ఇంటిని కలిగి ఇంటికి చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండాలని సూచించారు. గృహాలతో పాటు వివిధ ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, కళాశాలలు తదితర ప్రభుత్వ భవనాలపైనా సోలార్ రూఫ్ టాప్ లు ఏర్పాటు ద్వారా విద్యుత్ ఉత్పత్తి ద్వారా విద్యుత్ బిల్లులను పొదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల సమన్వయంతో తగిన కార్యా చరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.

### పంపుసెట్లకు సోలార్ విద్యుత్

ప్రధానమంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్(పీఎం-కుసుమ్) పథకం కింద వ్యవసాయ రంగంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 20.17 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా విద్యుత్ ఫీడర్ల స్థాయిలో లక్ష పంపు సెట్లను సోలార్ విద్యుత్ పంపు సెట్లకు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించగా మరో 2 లక్షల సోలార్ పంపు సెట్లకు కూడా కేంద్రం అనుమతించిందని చెప్పారు. సోలార్ రూఫ్ టాప్ ఇన్‌స్టాలేషన్ల ద్వారా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు నిరంతరం పర్యవేక్షించేం దుకు వీలుగా రాష్ట్రస్థాయిలో సీఎస్ అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులు, హెచ్‌ఓడీలతో రాష్ట్రస్థాయి కోఆర్డినేషన్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకుముందు జెన్‌కో ఎండీ చక్రధర్‌బాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాల అమలుకు సంబంధించిన వివిధ మార్గదర్శకా లను వివరించారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చెరుకూరి, ఏపీ ఈపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ సీఎండీలు పృథ్వీతేజ్, సంతోషరావు, ఎ.కె.వి.భాస్కర్, నెడ్‌క్యాప్ ఎండీ కమలాకర్‌బాబు, సంయుక్త కార్యదర్శి కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. అదేవిధంగా విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్, సెర్ప్ సీఈవో వి.కరుణ, హౌసింగ్ ఎండీ రాజబాబు తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

# అమర జవాన్‌కు కన్నీటి వీడ్కోలు



- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- పాల్గొన్న రాగిమానిపెంట గ్రామస్తులు
- సీఎం చంద్రబాబు, లోకేష్‌ల సంతాపం
- కుటుంబాన్ని ఆదుకుంటామని వెల్లడి

చిత్తూరు (చైతన్యరథం): భరతమాత కోసం జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల లో గాయపడి వీరమరణం పొందిన అమర జవాన్ కార్తీక్ యాదవ్ అంత్యక్రియలు బుధవారం స్వగ్రామం బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమానుపెంటలో మధ్యా హ్నం 3.45 గంటలకు అధికార లాంఛనాలతో జరిగాయి. దేశం కోసం తమ బిడ్డ ప్రాణాలర్పించా డని తల్లిదండ్రులు సెల్వి, వరదరాజులు కన్నీటి పర్యంతమయ్యారు. 4/8 గురా రైఫిల్ బెటాలియన్ లెఫ్టినెంట్ శివరాజ్‌సింగ్‌గిల్ నేతృత్వంలో 35 మందితో పరేడ్ నిర్వహించి గౌరవ వందనం చేశారు. 23 మంది గౌరవసూచికంగా గాలిలోకి కాల్పులు జరిపి అనంతరం అంత్యక్రియలు పూర్తి చేశారు. ఈ అంతిమ సంస్కారానికి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యే కె.మురళీమోహన్, గురజాల జగన్మోహన్, చిత్తూరు నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు హాజరయ్యారు. వీరజవాన్ కుటుంబసభ్యులను ఓదార్చి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారితో పాటు పలమనేరు ఆర్డీ వో భవాని, బంగారుపాళ్యం తహసీల్దారు బాబు రాజేంద్రప్రసాద్, మాజీ





సైనికుల సంక్షేమ సంఘం, ఎంఈజీ సంఘం, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### రాగిమానుపెంట స్వగ్రామం

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో అమరుడైన పంగల కార్తీక్ యాదవ్ (28) స్వగ్రామం బంగారుపాళ్యం మండలం ఎగువ రాగిమానుపెంట. తల్లిదండ్రులు సెల్వి, వరదరాజులు కాగా అన్న రాజేష్ ఉన్నారు. పదేళ్ల క్రితం ఆర్మీలో చేరిన కార్తీక్ యాదవ్ రాజస్థాన్ ఆర్మ్‌డ్ రెజిమెంట్‌లో ఏడేళ్ల పాటు పనిచేశాక రెండేళ్ల క్రితం జమ్మూకు బదిలీ అయ్యారు. ఉగ్రవాదులను ఏరివేసే కూంబింగ్ రైఫిల్ విభాగంలో పనిచేస్తున్నారు. గత ఆదివారం జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులతో జరిగిన పోరులో కార్తీక్ తీవ్రంగా గాయపడి ఆర్మీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వీరజవాన్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదు కుంటామని తెలిపారు. అలాగే జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

చైతన్యరథం

## విశాఖ ఉక్కును ఆదుకుంది కూటమి ప్రభుత్వమే : కిడారి శ్రావణ్ కుమార్



విశాఖపట్నం (చైతన్యరథం): ఉక్కును అన్ని రకాలుగా ఆదుకునేది కూటమి ప్రభుత్వమే, స్టీల్ ప్లాంట్ కాపాడేందుకు 11,440కోట్లు కేంద్ర కేబినెట్‌లో ఆమోదం తెలపడం సంతోషంగా ఉందని, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ వ్యాఖ్యానించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ ఉక్కు కర్మాగారం అని, వేలాది మంది తెలుగు వాళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి సంపాదించుకున్న సంస్థ విశాఖ ఉక్కు కర్మాగారం అని గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏటా 7.3మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం ఉన్న వైసీపీ ప్రభుత్వం నిర్వాకంతో అప్పులోకి కూరుకుపోయిందన్నారు. ఈ సంక్షోభం నుండి గట్టు ఎక్కాలంటే రూ.18వేల కోట్లు అయినా అవసరం అని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీ భరత్‌లు విన్నవించారని, స్పందించిన కేంద్ర మంత్రి ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు 500కోట్లు ముడిసరుకు సంబంధించి అలాగే బ్యాంక్ అప్పులు చెల్లింపుకు రూ.1,150కోట్లు చొప్పున మొత్తం రు1,650కోట్లును రెండు విడతల్లో కేంద్ర సాయం చేసింది అని సంక్షోభంలో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి కృషి మేరకు ఫలితంగా 11,440కోట్ల రూపాయలు సాయాన్ని కేంద్రం ప్రకటించడమే కాకుండా కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది అని ఇది చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం యొక్క స్టీల్ ప్లాంట్‌పై ఉన్న చిత్తశుద్ధి అని నాడు 1994సం.లో నష్టాల పేరుతో బీఐఎఫ్ఆర్ ప్రమాదం ఏర్పడి ప్లాంటును అమ్మడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే ఎర్రన్నాయుడు నాయకత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటం చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ప్రైవేటుపరం చేయకుండా ఆపిన ఘనత నాడు తెలుగుదేశం పార్టీదేనని కూటమి ప్రభుత్వంలో నష్టాలలో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను ఘట్టెంకించి అన్ని రకాలుగా ఆదుకునే భాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంపై చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని విజన్ ఉన్న నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమని కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు.

## విశాఖలో నూతన పాఠశాల భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ 59వ వార్డు ములగాడ కాలనీలో ఎమ్మెల్యే గణబాబు నూతన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పూర్తి ఆధునిక వసతులతో నిర్మించిన పాఠశాలను పూర్తిస్థాయిలో వినియోగించడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ చూపాలన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణలకు గురికాకుండా సొంత నిధులను వెచ్చించి పరిరక్షించి కార్పొరేషన్కు అప్పగించడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం తరగతులను ప్రారంభించారు.

## ఎందరో త్యాగాల ఫలితం విశాఖ ఉక్కు : బేబీనాయన



బొబ్బిలి (చైతన్యరథం): ఎందరో త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ నిలదొక్కుకు నేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం ఊపిరి పోస్తూ ఆర్థిక భరోసా కల్పించిందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన తెలిపారు. స్థానిక కోటలో విలేకరులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ కేంద్రం ఏదో ఒకవరాన్ని రాష్ట్రానికి ప్రకటిస్తోందన్నారు. గత పాలకులు ఢిల్లీ పర్యటనలు దేనికోసం చేశారో అందరికి తెలుసన్నారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తిసామర్థ్యం గల విశాఖ ఉక్కుకర్మాగారంతో యావత్ ఆంధ్రులకు అనుబంధంఉందన్నారు. 1994లో సంక్షోభంలో ఉన్న విశాఖ ఉక్కును అమ్మేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంకావడంతో అప్పట్లో దివంగత కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు తదితర పెద్దలు అడ్డుకోగలిగారని బేబీనాయన గుర్తుచేశారు. టీడీపీ హయాంలో రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా కృషిచేశారని, 2002లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా కఠోరమైన సత్యాలను దాచ లేరని తెలిపారు.

## యువత రక్తదానం చేయాలి... పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



పలాస (చైతన్యరథం): నిత్య జీవితంలో ఎంతో మందికి సకాలంలో రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి పరిస్థితి ఏర్పడకుండా యువత రక్తదానం చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం విశాఖపట్నం ఎన్టీఆర్ ట్రస్ట్, శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రి, టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రి, కాశీబుగ్గ ప్రాణదాత, శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు స్మరిస్తూ... రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, పలాస నియోజకవర్గం టీడీపీ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ... రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణాలు కాపాడుకోవచ్చు అన్నారు. రక్త నిల్వలు లేకపోవడంతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని, రక్తం దానం చేయడం ద్వారా మరో ప్రాణం కాపాడుతుందని చెప్పారు. ప్రతీ వ్యక్తి ప్రతీ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు అన్నారు. దీంతో ఆరోగ్యంగా ఉంటారని, మరలా కొత్త రక్తం తయారవుతుందన్నారు. ప్రతీ ఏడాది టిడిపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని చెప్పారు. రక్తదాన శిబిరంలో సుమారు 738 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని, రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విశాక స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర మణిహారం



శ్రీకాకుళం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర మణిహారం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ-ఎ కాలనీలో గల తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం రూ.11,400కోట్ల ప్యాకేజీని ప్రకటించిందన్నారు. విశాఖ ఉక్కుకు చంద్రబాబు పూర్తి భరోసా ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు వినే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సింతు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కురుపాంలో విజృంభిస్తున్న అతిసార



కురుపాం (చైతన్యరథం): నియోజకవర్గంలో అతిసార విజృంభిస్తోంది. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇప్పటివరకు 23 కేసులు నమోదయ్యాయి. దీంతో వైద్య సిబ్బంది అప్రమత్తమైంది. ఆసుపత్రికి వస్తున్న రోగులను వైద్య సేవలు అందించి ఇళ్లకు పంపిస్తున్నారు. కాగా ఈ నెల 13 నుంచి రోజుకు రెండు, మూడు కేసులు నమోదు కావడంపై డీఎంహెచ్‌వో ఎస్.భాస్కరరావు స్పందించారు బుధవారం కురుపాం సీహెచ్‌సీని సందర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ శోభారాణితో మాట్లాడి కేసుల తీవ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గాందీనగర్‌లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులను పరామర్శించారు. పరిస్థితి అదుపులో ఉన్నప్పటికీ ఇంటింటికీ సర్వే నిర్వహించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యుడు శంకరరావును ఆదేశించారు. మండల కేంద్రంలో వాటర్ శాంపుల్స్‌ను తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ వేణుగోపాల్‌ను ఆదేశించారు. పైపులైన్లు లీకులు లేకుండా చూడాలని కోరారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు.

## పలాసలో యువనేత లోకేష్ జన్మదిన వేడుకలు

పలాస (చైతన్యరథం): ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పలాసలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ టీడీపీ నాయకులు బండపల్లి శ్రీనివాసరావు స్థానిక అందుల పాఠశాలలో విభిన్న ప్రతిభావంతులకు దుప్పట్లు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రపుశాల రామకృష్ణ గద్దం శ్రీనివాస్ పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాద బాధితులకు పరామర్శించిన తోయక జగదీశ్వరి



మన్యం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండలం, కొత్తగూడ గ్రామంలో బుధవారం నాడు జరిగిన అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పరామర్శించారు. కొత్తగూడ గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితులను, రెవెన్యూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు నిత్యవసర సరుకులను అందజేసి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివన్నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శనరావు, టీడీపీ సీనియర్ నాయకురాలు బిడ్డిక పద్మావతి, కద్రక కళావతి మరియు రెవెన్యూ, సచివాలయ సిబ్బంది మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ కబ్జాలు అరికట్టేందుకే భూముల రీ సర్వే : చింతమనేని ప్రభాకర్



దెందులూరు (చైతన్యరథం): "భూతగాదాలు పరిష్కరించడం, అక్రమార్కుల భూ కబ్జాలు అరికట్టి సామాన్య ప్రజలకు భరోసా కల్పించటమే భూముల రీ సర్వే కార్యక్రమ లక్ష్యం" అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదపాడు మండలంలోని వసంతవాడ గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమాన్ని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించారు. రీ సర్వే ప్రాజెక్ట్ అమలు తీరుపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. సర్వే లక్ష్యం, సర్వే విధానం, సాంకేతిక విధానాలను రైతులకు అవగాహన కల్పించాలని, రీ సర్వే ఎంత పారదర్శకంగా జరగుతుందనే అంశాన్ని ప్రజలకు సవివరంగా వివరించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ...

"దాదాపు 100 సంవత్సరాల తర్వాత భూముల రీ సర్వే చేపట్టడం జరిగిందని, దశాబ్దాల క్రితం జరిగిన సరిహద్దు రాళ్ళ కనపడక ఎన్నో చోట్ల సర్వే సమయంలో భూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయని, అలాగే పత్రాలు ఉన్నప్పటికీ సరిహద్దులు పంపకాలు సరిగా జరగక, ఎంతో మంది సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించి భూ యజమానులకు అసలైన సర్వే వివరాలు అందించి వారి భూములుకి భద్రతా కల్పించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ అవకాశాన్ని భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ రీ సర్వే కార్యక్రమంలో భూములను అక్షాంశ రేఖాంశాలను పరిగణనలోకి తీసుకుని హద్దులు నిర్ణయించటం జరుగుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. పెదపాడు మండలంలో వసంతవాడ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందని, వసంతవాడ గ్రామం తర్వాత ఈ ప్రాజెక్టును అన్ని గ్రామాల్లో కూడా అమలు చేసి భూమి హద్దులను రీ సర్వే ద్వారా స్పష్టం చేసి ఎక్కడ కూడా భూ తగాదాలు, ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, టీడీపీ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రాంప్రసాద్, గుత్తా అనిల్, గారపాటి రామసీత, మోరు శ్రావణి, మందపాటి వేంకటేశ్వరరావు, ఎమ్మార్వో కృష్ణజ్యోతి, ఎంపీడీవో అమీల్ జామ సహా పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చిరంజీవి పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం



రాజమహేంద్రవరం (చైతన్యరథం): బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుతో పాటు 11 మంది వీరుల విగ్రహాలతో అత్యద్భు తంగా రాజమహేంద్రవరం కంబాలచెరువు వద్ద ఉన్న చిరంజీవి పార్కును అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. పార్కు పనులను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. అల్లూరి సీతారామరాజుకు రాజమహేంద్రవరంతో ఉన్న అనుబంధానికి గుర్తుగా ఈ పార్కులో రూ.50 లక్షలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. పార్కు సుందరీకరణకు రూ.70 లక్ష లు కేటాయించామన్నారు. ఈ పార్కును గతంలో మాజీ కేంద్ర మంత్రి చిరంజీవి ప్రా రంభిచారని గుర్తుచేశారు. ఈ పార్కు ప్రాధాన్యతను పెంచే పనులు ఫిబ్రవరి నెల రెండో వారంలో పూర్తవుతాయన్నారు. అప్పుడు పార్కు ప్రారంభోత్సవానికి మెగా ఫ్యామిలీ కుటుంబీకులను ఆహ్వాని స్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ, వై.శ్రీను, జామి సత్యనారాయణ పాల్గొన్నారు.

పైపులైను మరమ్మతులు చేపట్టాలి

రాజమహేంద్రవరం సెంట్రల్ విజిటబుల్ మార్కెట్ వద్ద తాగునీటి పైపులైన్‌కు తక్షణమే మరమ్మతులు చేసి తాగునీరందించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆదేశించారు. సెంట్రల్ విజిటబుల్ మార్కెట్‌ను మంగళవారం సాయంత్రం పరిశీలించారు. హెడ్ వాటర్‌ట్యాంక్ పగిలి తాగునీరు వృథాగా వ్యాపార సముదాయాల్లోకి వస్తుందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సం బంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతు లు చేయించాలని ఆదేశించారు. మార్కెట్ సమీపం లో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలతో ఇబ్బందిపడుతున్నామని స్థానికులు చెప్పగా ఆయన వెంటనే పోలీసులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు : గద్దె రామమోహన్



విజయవాడ (చైతన్యరథం): అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ నగరాన్ని ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకుంటున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 13వ డివిజన్ కోనేరువారి వీధిలో రూ.20 లక్షల అంచానా వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు, రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన జేడీనగర్ 3వ వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... చిన్నపాటి వర్షానికి సైతం నగరంలోని రహదారులపై నీరు నిల్వ ఉంటున్నాయని, నీరు నిల్వ ఉండకుండా అధికారులతో కలిసి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. రహదారుల నిర్మాణం చేయడంతో పాటుగా డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగు పరుస్తున్నారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ హాయంలో సిల్టు తీయకపోవడం వల్ల వరద నీరు నగరంలోకి వస్తోందన్నారు. అందువల్ల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడంపై దృష్టి పెట్టామని చెప్పారు. ప్రత్యేకంగా వాహనాలను తెప్పించి పూడిక తీయిస్తున్నామని తెలిపారు. నగరంలోని అన్ని రహదారులను సీసీ రోడ్లుగా మార్చడానికి 2014-19 హాయంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూ.1600 కోట్లు మంజూరు చేశారని, 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ రోడ్లను నిర్మాణం చేయకుండా నిధులను మళ్ళించి ఉపయోగించుకున్నదని చెప్పారు. ఇప్పుడు మళ్ళీ నగరంలోని రహదారుల నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించుకుని అన్ని రహదారులను సీసీ రోడ్లుగా మారుస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. అమరావతికి ముఖద్వారంగా ఉన్న విజయవాడ నగరాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటుగా మంత్రి పి.నారాయణ కూడా తూర్పు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రణాళిక ప్రకారం నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ కార్యక్రమములో పార్టీ డివిజన్ అధ్యక్షుడు గద్దె ప్రసాద్, నాయకులు వేమూరి బాబూరావు, గుమ్మడి కృష్ణారావు, శొంటి నాగేశ్వరరావు, వీరంకి డాంగేకుమారి, శొంటి సాయిలక్ష్మి, కే.మానస, గన్నే రవి, మాధిరెడ్డి రవి, పేరేపి ఈశ్వర్, బావరాజు నాని, చలసాని రమణ, శంకరరావు, సాంబశివరావు, ముత్యం జయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కారం : బడేటి చంటి

ప్రజాసమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపడమే లక్ష్యమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఆదివారం ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు వైసీపీ ప్రభు త్వంలో తిష్టవేసిన సమస్యల పరిష్కారానికి ఆహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. భవిష్య త్తులో సమస్యల రహిత నగరంగా నియోజక వర్గాన్ని తీర్చిదిద్దుతానన్నారు. వచ్చిన వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని, సమ స్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## కల్లు గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): కల్లుగీత కార్మికులకు 340 మద్యం షాపుల కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. మద్యం షాపుల లైసెన్స్ ఫీజులోనూ 50 శాతం రాయితీ ఇవ్వడాన్ని గురుమూర్తి స్వాగతించారు. గౌడ సామాజికవర్గానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ, నామినేటెడ్ పోస్టుల్లో సైతం సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని గురుమూర్తి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీల పక్షపాతి అని గురుమూర్తి కొనియాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్న సీఎం చంద్రబాబునాయుడు కల్లు గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం కేటాయిస్తామని చెప్పిన హామీని నెరవేర్చారని గురుమూర్తి గుర్తు చేశారు. కల్లు గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపుల లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మద్యం షాపుల కేటాయింపుతో కల్లు గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

తమది బీసీల ప్రభుత్వమని మరోసారి నిరూపితమైందని ఆయన పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని గురుమూర్తి స్పష్టం చేశారు.

## డంపింగ్ యార్డ్‌ను క్లీన్‌గా ఉంచేలా చర్యలు తీసుకోవాలి : శ్రీరాం రాజగోపాల్

జగ్గయ్యపేట (చైతన్యరథం): జగ్గయ్యపేటలోని డంపింగ్ యార్డ్‌ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ లక్ష్మీషా బుధవారం పరిశీలించారు. జగ్గయ్యపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ విలియంపేటకు ఆనుకొని ఉన్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే రాజగోపాల్ మునుపటి సమావేశంలో కలెక్టర్‌కి డంపింగ్ యార్డ్ స్థలాన్ని మార్చవలసిందిగా కోరారు. దానిపై చర్యలు తీసుకొనుటకు భాగంగా బుధవారం డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి డంపింగ్ యార్డ్‌ను వీలైనంత త్వరగా పూర్తిస్థాయి గ్రీనరీగా మారుస్తామని, ప్రజల్లో కూడా మార్పు రావాలని సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను తక్షణమే వాడకం తగ్గించాలని, డంపింగ్ యార్డ్‌లో కేవలం తడిచెత్త, పొడిచెత్త లాంటివి మాత్రమే ఉండాలని ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్‌ను క్లీన్‌గా ఉంచేలా చర్యలు తీసుకుంటామని, మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసి డంపింగ్ యార్డ్‌ను ఉద్యానవంగా మారుస్తామని, ఇప్పటికే స్వచ్ఛ ఆంధ్ర ఛైర్మన్ పట్టాభి జగ్గయ్యపేటను పైలెట్ ప్రాజెక్టుగా ప్రతిపాదించారని అందుకు అనుగుణంగా జగ్గయ్యపేట డంపింగ్ యార్డ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, 14వ వార్డు విలియంపేట కౌన్సిలర్ నకిరకంటి వెంకట్,9 వ వార్డ్ కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లెల కొండయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమన్వయంతో పనిచేయాలి : తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని, భారీగా నిధులు తెస్తున్నారని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. బుధవారం కాకానీ నగర్ కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, ఆర్.డబ్ల్యుయస్, పంచాయితీరాజ్, ఆర్అండ్‌బి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... వైసీపీ అరాచక పాలన వల్ల గాడి తప్పిన వ్యవస్థల్ని ఆరు నెలల్లో సీఎం చంద్రబాబు సరిదిద్దారని, వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో కలిసి ఆక్సిజన్ ఇచ్చి నిలబెట్టారని సౌమ్య తెలిపారు.

వైసీపీ ప్రభుత్వం రోడ్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. గ్రామాల మధ్య సరైన రోడ్లు లేక ఐదేళ్లుగా అవస్థలు పడుతున్నారని, మరలా కూటమి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో రోడ్ల సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో మెలగాలని పేర్కొన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తీసి ఇతర ప్రాంతాల్లో ఏర్పాట చేసేప్పుడు, మంచినీటి పైపులైన్ల నిర్మాణంలోనూ, ఆక్రమణలకు గురైన రహదారులను ఖాళీ చేయించే క్రమంలో పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు.

# క్రిమిసంహారక మందులతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది : శావల దేవదత్

తిరువూరు (చైతన్యరథం): క్రిమిసంహారక మందులతో పంటలను పండించడం వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతిని వారి జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన శ్రద్ధ వహించి సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నారని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ వెల్లడించారు.

సహజ వ్యవసాయం వల్ల క్రిమిసంహారకార అవశేషాలు లేని ఆహారాన్ని తయారుచేసే ఆంధ్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రత్యేక కసరత్తు చేస్తూ అదే విధంగా ఆంధ్రా బ్రాండ్ క్రియేట్ చేస్తూ దేశంలోనే మొదటిగా సేంద్రియ మరియు సహజ వ్యవసాయం ద్వారా ఒక బ్రాండ్ క్రియేట్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఎన్నోఎన్నో రకాల ప్రోత్సాకాలు అందించే ప్రణాలికను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు.

అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్లో ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ద్వారా ఎఫ్‌పీవోలను ఏర్పాటు చేసి గ్రామాలలో ఉన్న సాగుభూమిలో సుమారు 25% భూమిని సేంద్రియ మరియు సహజ వ్యవసాయం చేసేలా రైతులకు అందుబాటులో ఉన్న వ్యవసాయ భూములను సేకరించి వారికి అవసరమైన విధంగా వ్యవసాయ రంగంలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వంలో రహదారులు దుర్భరం : బొండా ఉమా



విజయవాడ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలో ఇప్పటికే 130 కోట్ల రూపాయలతో సెంట్రల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని, కొన్ని పనులు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో ప్రతి ప్రజాసమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం అటకెక్కిందని, అభివృద్ధి నిర్లక్ష్యానికి గురైందని, గత వైసీపీ ప్రభుత్వంలో రహదారులు దుర్భరంగా ఉండేవని, కూటమి ప్రభుత్వంలో తాను నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని శివారు ప్రాంతాలలో సైతం ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణంపై దృష్టి సారించామన్నారు. ఇందుకు సంబంధించి 60 కోట్ల రూపాయలు మంజూరైనట్లు చెప్పారు. ప్రజల సంపూర్ణ సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా 245 కోట్ల రూపాయల వ్యయంతో అజిత్ సింగ్‌నగర్ వద్ద రెండవ ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు, రెండవ ఫ్లైఓవర్ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సహాయ సహకారాలతో కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వ 50:50 శాతం నిధులతో త్వరలోనే ఇందుకు సంబంధించిన పనులు సైతం ప్రారంభిస్తామని, ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిచేసి చూపుతామని స్పష్టం చేశారు. స్థానిక ఆర్అండ్‌బి ఎంప్లాయిస్ అసోసియేషన్‌కాలనీ ప్రతినిధుల ఐక్యతను బొండా ఉమామహేశ్వరరావు అభినందించారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న రావిపాటి సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం): తెలుగు జాతి ఉన్నన్నాళ్లు తెలుగుదేశం పార్టీ తెలుగుప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్‌ల చేతుల మీదగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ లక్షరూపాయలు చెల్లించి తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం అందుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... తెలుగుదేశంపార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం ఎంతో గర్వంగా ఉందని కార్యకర్తలను సొంత కుటుంబసభ్యుల్లా చూసే ఏకైక పార్టీ తెలుగుదేశమేనని తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా యువనేత ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 26న 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రారంభమైన టీడీపీ సభ్యత్వ నమోదు రికార్డు స్థాయిలో కోటి సభ్యత్వాలు దాటిందంటే ప్రజల్లో తెలుగుదేశం పార్టీ పట్ల నమ్మకం ఏస్థాయిలో ఉందో అర్థం అవుతుందని నానాటికీ విశేష ఆదరణ పొందుతోందన్నారు.

రూ.100లు చెల్లించి తీసుకునే సభ్యత్వంతో రూ. 5లక్షల బీమా ప్రయోజనం లభిస్తుందన్నారు. దురదృష్టవశాత్తు ఏవైనా ప్రమాదాలబారిన పడినప్పుడు, తెలుగుదేశం పార్టీ బాధితుల కుటంబసభ్యులకు అండగా నిలుస్తుంది. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు, విద్యాబ్యాసం వంటి ఎన్నో ప్రయోజనాలు, పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగుయువత జిల్లా అధ్యక్షులు కొమ్మినేని సాంబశివరావు, అర్బన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తినేని రాజేష్, జాగర్లమూడి శ్రీనివాస్, బందారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ

**●హ్యూండాయ్ షోరూమ్‌లో క్రెటా ఈవీ కార్ ఆవిష్కరించిన ఎంపీ కేశినేని**



విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజధాని ప్రాంతంలోని విజయవాడ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. నగరానికి ప్రజల సౌకర్యార్థం కొత్త వాహనాలు అందుబాటులోకి రావటం ఎంతో సంతోషంగా వుందని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఎనికేపాడులోని లక్కీ హ్యూండాయ్ షో రూమ్‌లో బుధవారం ఎంపి కేశినేని శివనాథ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎమ్.డి.అహ్మద్ షరీఫ్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరాతో కలిసి హ్యూండాయ్ క్రేటా ఎలక్ట్రిక్ కార్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ప్రపంచం మొత్తం ఈవీ వాహనాల వైపు చూస్తుందని... ఈవీ వాహనాల వాడకం పెరిగితే కాలుష్యం తగ్గుతుందన్నారు. అలాగే వినియోగదారులకు నిర్వహణ భారం కూడా తగ్గుతుందన్నారు. విజయవాడ గ్రీన్ ఎనర్జీ సిస్టమ్స్‌తో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హ్యూండాయ్ షోరూమ్ చైర్మన్ సందీప్ ఉస్మాన్, సి.జి.ఎమ్. రోహిణ్ కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు : ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): మార్కెట్ యార్డ్ కమిటీ ఆవరణలోని గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వారి ఎరువుల విక్రయ కేంద్రాన్ని మాజీమంత్రి, టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంలో రైతులకు కనీసం ఒక్క యూరియా బస్తా కూడా ఇవ్వలేదని, కూటమి ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు అందించడంతో పాటు... పండించిన పంటను సైతం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.

# అభివృధి పనులతో కూటమి ప్రభుత్వం దూకుడు

**●టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. దారునాయక్**



అమరావతి (చైతన్యరథం): "వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాల్లో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుంది. కొత్త రోడ్లు, కాలువల నిర్మాణంతో పల్లెలు కళకళలాడుతున్నాయి. పారిశుధ్య సమస్య పరిష్కా దానికి వ్యర్థాల నుంచి సంపద సృష్టించే కేంద్రాలు, రక్షిత నీటిని అందించేందుకు జలజీవన్ మిషన్ పనులు, వెలుగులు అందించే వీధిదీపాల వరకు అనేక కార్యక్రమాలతో గ్రామాల్లో సందడి నెలకొంది." అని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్ వెల్లడించారు. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రూ.2.270 కోట్ల మెటీరియల్ నిధులతో 27,680 రహదారుల పనులు నాలుగు నెలల క్రితం ప్రారంభించారు. వీటిలో 16,779 రోడ్ల పనులు పూర్త య్యాయి, మార్చి నెలాఖరుకు మిగతావీ పూర్తవుతాయి. గిరిజన ఆవాస ప్రాంతాల్లోనూ పీఎం జన్మన్ పథకంలో రూ.280 కోట్లతో 180 రోడ్ల పనులు ఈ నెలాఖరులో ప్రారంభంకానున్నాయి. రెండోవిడతలో రూ.275 కోట్లతో మరో 76 రోడ్ల పనులు కూటమి ప్రభుత్వం చేపట్టనున్నది. వ్యర్థాల నుంచి సంపద, గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి వ్యర్థాల నుంచి సంపద సృష్టించేలా 10,491 ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాలు సిద్ధం చేస్తున్నారు. ఇళ్లు, వీధుల్లో నుంచి వ్యర్థాలను సేకరించి సేంద్రియ ఎరువులు తయారు చేయనున్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమం విజయవంతంగా అమలు కాగా... వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. గ్రామాల్లో అంధకారాన్ని తొలగించేందుకు ఎల్‌ఈడీ దీపాలు మళ్లీ అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం ఇందన సామర్థ్య సేవల సంస్థ (ఈఈఎస్ఎల్)తో ప్రభుత్వం మరోసారి ఒప్పందం చేసుకోనుంది. 2014-19 టీడీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో ఈఈఎస్ఎల్, నెడ్క్యాప్ ఆధ్వర్యంలో 20 వేలకు పైగా ఎల్‌ఈడీ వీధిదీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం భ్రష్టుపట్టించి గ్రామాలను అందకారంలోకి నెట్టివేసిందని దారు నాయక్ విమర్శించారు.

# సర్వేపల్లిలో ఐదేళ్ల తర్వాత మళ్లీ అభివృద్ధి జాతర

## వైసీపీ హయాంలో వ్యవస్థలన్నీ విధ్వంసం



- రూ.10 కోట్లతో ఇరిగేషన్ వ్యవస్థకు కొత్తరూపు
- పల్లెల్లో గ్రావెల్ రోడ్లకు రూ.2.80 కోట్ల ఏఎంసీ నిధులతో అంచనాలు
- రూ.12 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం
- గిరిజనుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- రూ.20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్ల ప్రారంభోత్సవం సందర్భంగా
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- ఘనస్వాగతం పలికిన వడ్లపూడి ప్రజలు

మనుబోలు, చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించి అభివృద్ధి అనే మాట లేకుండా చేశారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవస్థలన్నింటిని గాడిలో పెట్టే ప్రయత్నంలో ఉందన్నారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంతో పాటు పల్లెల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వడ్లపూడిలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.25 లక్షలు ఇచ్చామన్నారు.

ఇరిగేషన్ శాఖకు సంబంధించి వడ్లపూడి సాగునీటి సంఘం పరిధిలో రూ.63 లక్షలతో ఏడు పనులను రైతుల భాగస్వామ్యంతో చేయించామన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్న వడ్లపూడి సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రజల అవసరాల మేరకు మెటల్ రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. వడ్లపూడిలో సచివాలయం ఏర్పాటు అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు.

ఇక్కడ కూడా గిరిజనులు ప్రభుత్వ పథకాలను పొందే విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇప్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. సచివాలయ వ్యవస్థను స్ట్రీమ్ లైన్ చేసి ఉద్యోగులందరూ ప్రజల కోసం పనిచేసేలా ప్రయత్నాలను తల ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు. సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.10 కోట్లతో 130కి పైగా పనులు చేపట్టి ఇరిగేషన్ వ్యవస్థకు కొత్త రూపు తెచ్చామన్నారు. ఏఎంసీ నిధులు రూ.2.80 కోట్లతో పల్లెల్లో గ్రావెల్ రోడ్ల నిర్మాణం చేపట్టబోతున్నాం. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరు చేయించాం. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు కూడా కొనసాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అగమ్యగోచరంగా మారిన దేగపూడి, బండేపల్లి కాలువ పనులను పూర్తి చేయించే బాధ్యతను కూడా తీసుకున్నానన్నారు.

# గిద్దలూరు సమస్యలు పరిష్కరించాలి

### - సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, (చైతన్యరథం): ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన బుధవారం జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ, ఆర్‌డబ్ల్యుఎస్ వైద్యశాఖలకు సంబంధించిన సమస్యలను లేవనెత్తి వాటిని పరిష్కారం చేయాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు 17ఉన్నాయని, ఇందులో ఎస్‌డబ్ల్యువో పాయింట్స్ 2మాత్రమే ఉన్నాయన్నారు. వసతి గృహాలకు పూర్తి స్థాయిలో స్వంత భావనాలు లేకపోవటంతో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. నూతన స్వంత భవనాల నిర్మాణానికి రెవిన్యూ శాఖ ద్వారా స్థల సేకరణ చేయించి, విద్యార్థులకు సరైన సౌకర్యాల కల్పనకు విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు.. బెస్తవారిపేట మండలంలో ఒక ఎస్టీ ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ సంక్షేమ వసతి గృహాలకు స్థలం కేటాయించాలని, రాచర్ల, అర్ధవీడు గురుకులాల్లో డిగ్రీ తరగతులను అందుబాటులోకి తేవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో ఉద్యోగుల కొరత ఉందని ఆ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. గిద్దలూరు నియోజకవర్గం వెనుకబడిన వర్షాధార ప్రాంతం కావటంతో వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో జలజీవన్ మిషన్ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినఎటికీ పనులు పూర్తి కాలేదని, వేసవిని దృష్టిలో ఉంచుకొని గిద్దలూరు నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్డీఎఫ్ నిధులు మంజూరు చేయాలని కోరారు. గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అన్ని విభాగాల వైద్యులను అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి రోగులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని కోరారు. వైద్యశాలలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, వైద్యశాలల్లో సెంట్రల్ ఆక్సిజన్ సిస్టంను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నా రు. సంరక్షణ సేవలను అందించడానికి ఫంక్షనల్ ఐసీయూ సెటప్‌ను ఏర్పాటు చేయాలని, కంభం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అన్నీ విభాగాల వైద్యులను అందుబాటులోకి తేవాలని కోరారు.

### వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా

# ఫిల్టర్ బెడ్‌లకు మరమ్మతులు చేపట్టాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, చైతన్యరథం) :రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని దర్శి పట్టణం, పరిసర గ్రామాలకు తాగునీరు అందించే నెదర్లాండ్ స్కీం ఫిల్టర్ బెడ్‌ల మరమ్మతు పనులను పూర్తి చేయాలని టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఒంగోలులోని ప్రకాశం భవన్‌లో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా సమీక్షా సమావేశంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, పలువురు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో డాక్టర్ లక్ష్మీ వివిధ అంశాలపై ఆమె మాట్లాడారు. దర్శిలోని నెదర్లాండ్ స్కీము, చందవరం, పొట్లపాడు, ముండ్లమూరు, కురిచేడు వాటర్ హెడ్ వర్క్ పూర్తిచేసి తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కూడా డాక్టర్ లక్ష్మీ కోరారు. నెదర్లాండ్ స్కీము ఫిల్టర్ బెడ్లను శుభ్రం చేసి వేసవి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి అదేవిధంగా కలెక్టర్ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని నియోజకవర్గాల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుంద ని, దర్శి ప్రాంతంలో ఉన్న సమస్యను కూడా గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను దర్శి వాటర్ స్కీం పనితీరును పరిశీలించాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్లో మరమ్మతులు చేపట్టాలని డాక్టర్ లక్ష్మి కోరారు. దీనిపై స్పందించిన మంత్రి వీరాంజనేయ స్వామి మరమ్మతులకు అవసరమైన నిధులు మంజూరైనట్లు ప్రకటించారు. దర్శి నియోజకవర్గానికి ఆయా హాస్టళ్ల మరమ్మతులకు దాదాపు కోటి రూపాయలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు. దీనిపై డాక్టర్ లక్ష్మి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కురిచేడులో ఎస్సీ బాలికల హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వాసుపత్రుల్లో పరికరాలు మెరుగుపరిచి రోగులకు సక్రమంగా వైద్యసేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరారు. ఈ సందర్భంగా దర్శి పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం గది లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెంటనే నిర్మాణం చేపట్టాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత మెడికల్ అండ్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.




### నారా లోకేష్ ఆరోగ్య రక్ష ఆధ్వర్యంలో

# నేడు లోకేష్ జన్మదిన వేడుకలు

- ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి
- లోకేష్ చిత్తరువుతో 42 కేజీల కేక్ తయారీ

నెల్లూరు, (చైతన్యరథం): నారా లోకేష్ ఆరోగ్య రక్ష కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం ఉదయం 10 గంటలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరవుతారు. నారా లోకేష్ 42 ఏళ్ళను పురస్కరించుకొని చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో 42 కేజీల కేకును ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# మంత్రి లోకేష్ పుట్టిన రోజు వేడుకలకు తిరుపతిలో భారీ ఏర్పాట్లు

### తిరుపతిలో విస్తృతంగా కార్యక్రమాలు: టీడీపీ నేత నరసింహయాదవ్ వెల్లడి

తిరుపతి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్బంగా గురువారం తిరుపతి పార్టీ నేతలు కార్యకర్తలచే తిరుపతిలో ఉదయం 09:00 గంటలకు అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి నరసింహ యాదవ్ తెలిపారు, బుధవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉదయం 09:45 గంటలకు యూనివర్సిటీలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. 10:15 గంటలకు టౌన్ క్లబ్ కూడలిలో నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 11:45 గంటలకు రుయా హాస్పిటల్ వద్ద అన్నదానం, మధ్యాహ్నం 12.15 గంటలకు తిరుపతి పార్లమెంట్ కార్యాలయం కేక్ కట్ చేస్తారు. ఈ కార్యక్రమానికి తిరుపతి నియోజకవర్గ పరిధిలోని కార్యకర్తలు, నాయకులు, పార్లమెంట్ నాయకులు, రాష్ట్ర నాయకులు, అనుబంధం సంఘాల నాయకులు, మహిళా కమిటీల సభ్యులు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, యూనిట్ ఇంచార్జ్‌లు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### మాధవరం, కమలామర్రి, గుంటిమడుగు

# రహదారుల పునరుద్ధరణకు చర్యలు

### మంత్రి మండిపల్లి వెల్లడి



రాయచోటి, చైతన్యరథం) : రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నమయ్య కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ల చొరవతో రాయచోటి మండల పరిధిలోని మాధవరం గ్రామం నుండి గతంలో అటవీశాఖ అధికారులు మూసివేసిన కమలామర్రి, గుంటిమడుగులకు వెళ్లే రహదారుల పునరుద్ధరణకు అటవీశాఖ అధికారులతో కలిసి చర్యలు చేపడుతున్నట్లు ఐటీడీపీ అన్నమయ్య జిల్లా నాయకులు కసినేని మహేందర్ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగానే అటవీ శాఖ అధికారులతో కలిసి మాధవరం గ్రామ టీడీపీ నాయకులు రాకపోకల దారిని పరిశీలించారు. రాయచోటి మండలం మాధవరం గ్రామం నుండి కమలామర్రి, గుంటిమడుగు లకు వెళ్లే రహదారులు పూర్తిగా అటవీశాఖ అధికారులు మూసివేయడంతో ప్రజల రాక పోకలు పూర్తిగా ఆగిపోయాయని, దీంతో మాధవరం, కమలామర్రి, గుంటిమడుగు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని మాధవరం గ్రామ టీడీపీ నాయకులు మహేంద్ర నాయుడు, సురేంద్ర, వెంకట గంగన్న, రామ్మోహన్, గణేష్,రఘు, రాము, వంశీ తదితరులు గుంటిమడుగు గ్రామ రైతులతో కలిసి సమస్యను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌ల దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన వారు రహదారి సమస్యను పరిష్కరించి మాధవరం గ్రామ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ మేరకు అటవీశాఖ అధికారులతో కలిసి మాధవరం గ్రామ టీడీపీ గ్రామ నాయకులు రహదారిని పరిశీలించారు. త్వరలోనే సమస్యను పరిష్కరించి మాధవరం గ్రామం నుండి కమలామర్రి, గుంటిమడుగు గ్రామాలకు వెళ్లే రహదారులను పునరుద్ధరిస్తామని తెలియజేశారు.

# చంద్రబాబు కృషితోనే విశాఖ ఉక్కుకు ఆర్థిక భరోసా

**◆బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ**

పెనుకొండ (చైతన్యరథం) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక భరోసా లభించిందని, ఆయన ఢిల్లీ పర్యటనల వల్లే రూ.11,440 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్తరాంధ్రకే కాదు యావత్తు ఆంధ్ర రాష్ట్రానికే విశాఖ స్టీల్ ప్లాంట్ మణిహారన్నారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ప్రజలు పోరాటాలు చేశారని, మరెందరో ప్రాణాలు సైతం ధారబోసి విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నారని గుర్తు చేశారు. అటువంటి ఉక్కు పరిశ్రమ తీవ్ర నష్టాల బారినపడ్డ నేపథ్యంలో ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ అండగా నిలిచిందని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను నష్టాల నుంచి గట్టెక్కించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేశారన్నారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ.. కేంద్ర ప్రభుత్వం ఏపీకి శుభవార్త చెబుతూనే వచ్చిందని, ఇదే క్రమంలో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన విశాఖ ఉక్కు పరిశ్రమకు 11,440 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని మంత్రి సవిత ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్రతో పాటు విశాఖ ఉక్కు పరిశ్రమపైనా దృష్టిసారించిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కాంటే రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,



ఎంపీ భరత్ కోరిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, బ్యాంకుల అప్పులకు రూ.1,150 కోట్లు.. ఇలా రెండు విడతల్లో 1,650 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి ఆదుకోడానికి సీఎం చంద్రబాబు కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు రూ.11,440 కోట్లు ప్రకటించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు.

**అప్పుడు.. ఇప్పుడు ఆదుకున్నది చంద్రబాబే..**

ఇప్పుడే కాదు... గతంలోనూ విశాఖ ఉక్కు పరిశ్రమ కష్టాల్లో ఉంటే సీఎం చంద్రబాబు అప్పటి కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి నిధులు రప్పించారని మంత్రి సవిత తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయిలో లాభాలు వచ్చేలా టీడీపీ ప్రభుత్వం కృషి చేసిందని 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు... ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించింది సీఎం చంద్రబాబేనని తెలిపారు.

**స్వలాభం కోసం ఢిల్లీ చుట్టూ జగన్ ప్రదక్షిణలు**

అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు తనపై ఉన్న కేసుల నుంచి బయటపడడానికి, స్వలాభం కోసం ఢిల్లీ చుట్టూ జగన్ రెడ్డి ప్రదక్షిణలు చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. ఏ రోజూ రాష్ట్ర సమస్యల పరిష్కారానికి గాని, విశాఖ ఉక్కు పరిశ్రమను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి గాని ఆయన కేంద్రాన్ని కోరలేదన్నారు. ఈ నిజాలను దాచేసి, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. తమ నాయకుడు చంద్రబాబు మాట మీద నిలబడే వ్యక్తి అని, మాయమాటలు, గాలి మాటలు చెప్పడం తమకు రాదని, అవి వైసీపీ నేతలకే సొంతమని మంత్రి సవిత విరుచుకుపడ్డారు. కేవలం ఏడు నెలల కాలంలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేసి రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం దావోస్‌లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.



## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలిసిన పల్లె కుటుంబ సభ్యులు

పుట్టపర్తి (చైతన్యరథం): ప్రముఖ సినీహీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకూ మహారాజ్ విజయోత్సవ వేడుకలు అనంతపురంలోని రామ్‌నగర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన ప్రముఖ హీరో, ఎమ్మెల్యే బాలకృష్ణను పుట్టపర్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ నటించిన డాకూ మహారాజ్ చిత్రం ఎంతో అద్భుతంగా ఉందని కొనియాడారు. గతంలో భైరవద్వీపం, చెన్నకేశవరెడ్డి , సమరసింహారెడ్డి, ముద్దులమామయ్య వంటి కుటుంబ చిత్రాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. సినీహీరో నందమూరి బాలకృష్ణ తండ్రి నందమూరి తారక రామారావుకు తగ్గ తనయుడు అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ సినీ హీరోగా ఎన్నో సినిమాల్లో సమాజానికి తగ్గట్లుగా కథలను ఎంచుకుని నటించారని కొనియాడారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌లో సినీ రంగాన్ని అభివృద్ధిపరిచే విధంగా, ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



## మృతులకు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ నివాళి

మంత్రాలయం (చైతన్యరథం): కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వేద విద్యార్థుల భౌతికకాయాలకు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఎన్.రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు ఈ సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారని, వారికి కొండంత ధైర్యం చెబుతూ అన్ని విధాలుగా ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు అశోక్ రెడ్డి, వరదరాజులు, రఘు, డిసిసి తిమ్మప్ప, శివ, డేవిడ్ తదితరులు పాల్గొని మృతులకు నివాళులర్పించారు.





## కూటమి పాలనలో జోరుగా అభివృద్ధి పనులు

**◆మంత్రి సవిత స్పష్టీకరణ**

**◆సిసి రోడ్ల పనులను పరిశీలించిన మంత్రి**

పెనుకొండ (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం శ్యాపురం గ్రామం వద్ద గోపాలస్వామి గుడికి వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న సిసి రోడ్లను బుధవారం మంత్రి పరిశీలించారు. అనంతరం కంబాలపల్లి గ్రామంలో 80 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, శ్మశానానికి వెళ్లే రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి మంత్రి పరిశీలించారు. గ్రామంలో రోడ్డు, కల్వర్టు సమస్యలను పరిష్కరించినందుకు మంత్రి సవితకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఏ గ్రామంలో కూడా అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే గ్రామాలకు మహర్దశ వచ్చిందని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా నిర్మించాలని కాంట్రాక్టర్లకు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయస్థితిలో ఉన్న మహిళను కాపాడిన మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి

**◆మానవత్వం చాటుకున్న మంత్రికి ప్రశంసలు**

పాణ్యం (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయస్థితిలో ఉన్న మహిళను చూసి సకాలంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి కాపాడారు. పాణ్యం నియోజకవర్గం నంద్యాల రోడ్డులోని తుమ్మరాజుపాలెంలో బుధవారం గుర్తు తెలియని మహిళ రోడ్డు ప్రమాదానికి గురై స్పృహ కోల్పోయింది. హైదరాబాద్ నుంచి బనగానపల్లెకు వస్తున్న క్రమంలో బాధిత మహిళను చూసిన మంత్రి సకాలంలో స్పందించారు. తీవ్రంగా గాయపడ్డ మహిళను వెంటనే పాణ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తన కాన్వాయ్‌లో తరలించి, మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వైద్యాధికారులను ఆదేశించారు. మంత్రి మానవతా దృక్పథంతో స్పందించిన తీరుపై స్థానికులు ప్రశంసిస్తున్నారు.





## వైభవంగా శ్రీరాముడి కళ్యాణ శోభాయాత్ర

**◆పాల్గొన్న ఎమ్మెల్యే మాధవీరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి**

కడప (చైతన్యరథం): నగరంలోని మునిసిపల్ మైదానంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం అట్టహాసంగా నిర్వహించారు. అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో శ్రీరాముడి కళ్యాణం, శోభాయాత్ర జరిగింది. ప్రత్యేక ఆహ్వానం మేరకు కళ్యాణ వేడుకలో కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాధవీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలను నిర్వాహక బృందం సత్కరించారు. శ్రీరామ కళ్యాణ శోభాయాత్రలో భక్తి శ్రద్ధలతో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ శోభా యాత్రకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేశారు.

# రాయలసీమలో వెలుగునిచ్చిన నిప్పుకణిక పరిటాల రవీంద్ర



వెంకటాపురం (చైతన్యరథం): ఒక నాయకుడు జనంలోంచి పుడతాడు... ఇంకో నాయకుడు అణచివేత నుంచి పుడతాడు.. మరో నాయకుడు పీడిత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించాలన్న లక్ష్యంతో పుడతాడు.. కానీ రాయలసీమలో ఒక నాయకుడు మాత్రం ఈ పరిస్థితులన్నింటి నుంచి పుట్టాడు. ఆయన అస్తమించి రెండు దశాబ్దాలైనా ఇప్పటికీ ప్రజల గుండెల్లో ధ్వనిస్తున్న నాయకుడే పరిటాల రవీంద్ర. పరిటాల రవి అన్నది కేవలం పేరు మాత్రమే కాదు.. ఆ పేరు ప్రజాకంటకులకు వణుకు తెప్పించేది.. పీడిత ప్రజల గుండెల్లో ధైర్యం నింపేది.. పేదప్రజల కన్నీరు తుడిచేది.. అణగారిన వర్గాలకు అండగా నిలిచేది.. ఆ పేరుకు మతం లేదు, ప్రాంతం లేదు, శత్రువులకు తుదిశ్వాస వరకు నిద్ర లేకుండా చేసిన పేరు అది.

### ఎవరూ ఊహించని ఉద్యమ కెరటం

అది 1958 ఆగస్టు 30.. ఆ రోజు ఈ ప్రాంతంలో ఒక నిప్పుకణిక పుడుతుందని.. భూస్వాములు, పెత్తందార్లను ఎదిరించే ఒక ఆయుధం పుడుతుందని.. ఇక్కడ ప్రజలకు అండగా నిలబడే ఒక ధైర్యం పుడుతుందని ఎవరూ ఉహించలేదు. అప్పటి ఉమ్మడి అనంతపురం జిల్లా రామగిరి మండలం నసనకోట పంచాయితీ వెంకటాపురం గ్రామంలో పరిటాల శ్రీరాములు – నారాయణమ్మ దంపతులకు జన్మించిన వ్యక్తే పరిటాల రవీంద్ర. ఆయన ఈ ప్రపంచానికి దూరంగా ఉండేవారు. 1975 ప్రాంతంలో భూస్వాములు, ఫ్యాక్షనిజం చెలరేగుతున్న సమయంలో.. వారిని ఎదిరిస్తూ పేదల పక్షాన నిలుస్తున్న పరిటాల శ్రీరాములు, ఆయన సోదరుడు పరిటాల సుబ్బయ్య దారుణంగా హతమార్చారు.. ఇక్కడ భూస్వాములు. తండ్రి చనిపోయేనాటికి పరిటాల రవీంద్ర వయసు 15 సంవత్సరాలు. ఎటుచూసినా నలువైపుల అలజడి... అభద్రతాభావం, అంతులేని అరాచకం. ఏ క్షణాన ఏ పెనుముప్పు ముంచుకొస్తుందో అంతుపట్టని పరిస్థితులు. అలాంటి సమయంలో కూడా పరిటాల రవీంద్ర సోదరుడు హరి.. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ బూటకపు ఎన్ కౌంటర్‌లో మరణించాడు. పరిటాల హరి మరణంతో కమ్ముకున్న చీకట్ల నుంచి పుట్టాడు అసలైన సూర్యుడు.. పరిటాల రవీంద్ర...

### కమ్యూనిస్టు పోరాటాల నుంచి ప్రజానేత వరకు ప్రస్థానం

భూస్వాములు, ఫ్యాక్షనిస్టులు పరిటాల రవీంద్ర మీద దృష్టిసారిస్తే.. తిరగబడి వెంటాడే వాడు వచ్చాడని వారు ఊహించలేకపోయారు. ఓవైపు పీపుల్స్ వార్ ఉద్యమంలో కీలకంగా మారిన పరిటాల రవి. భూస్వాములు, ఫ్యాక్షనిస్టుల ఏరివేత మొదలుపెట్టారు. ఎవరైనా ప్రజల జోలికి రావాలంటే భయపడేలా చేశారు. అప్పటి వరకు అధికారంలో ఆ నాయకులు ఎంత బలంగా ఉన్నా.. పరిటాల రవి పేరు చెబితే వణికిపోయేంతగా మార్చేశారు. అదే సమయంలో ఎన్టీఆర్ పార్టీ స్థాపించారు. ఆ రోజు ధర్మవరం, పెనుకొండ ప్రాంతంలో ఉన్న పరిస్థితులకు.. ఆయన చలించారు. ఇంత అరాచకం ఏంటి.. ఇక్కడ ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ఎదిరించేవారే లేరా అన్న సమయంలో ఎన్టీఆర్‌కు పరిటాల రవి కనిపించారు. అప్పటికే రాజకీయ ఆధిపత్యం కోసం హత్యలు, దాడులతో ఒక భయానక పరిస్థితులున్న సమయంలో ఎన్టీఆర్ పరిటాల రవిని రాజకీయాల్లోకి ఆహ్వానించారు. ఈ ప్రాంతంలో పోరాడాల్సింది ఆయుధం పట్టి కాదని.. అధికారం ఉంటే.. వీటిన్నింటికీ పరిష్కారం చూపించవచ్చన్నారు. సరిగ్గా 1993 జూన్ 7న రవి తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుంచి రాయలసీమ రాజకీయాలు ఇంకో మలుపు తిరిగాయి. రాజకీయంగా రవి వేసిన అడుగులు అప్పుడున్న అధికార పార్టీకి కలవరం సృష్టించాయి. అప్పట్లో ప్రజల పక్షాన పోరాడే క్రమంలో జైలుకు వెళ్లారు. అయినప్పటికీ జైలు నుంచే నామినేషన్ దాఖలు వేశారు. అప్పటికే ప్రజల గుండెల్లో బలమైన ముద్ర వేసుకున్న పరిటాల రవిని భారీ మెజార్టీతో గెలిపించారు.

- కమ్యూనిస్టు పోరాటాల నుంచి ప్రజానేత వరకు ప్రస్థానం..
- శత్రువులకు సింహస్వప్నం.. బడుగులకు ఆరాధ్య దైవం
- ఫ్యాక్షనిజాన్ని అంతమొందించి.. శాంతి కుసుమాలు పూయించిన నేత
- 20 ఏళ్లయినా తరగని అభిమానం.. చెరగని ముద్ర వేసుకున్న రవీంద్రుడు

అంతేకాదు పరిటాల రవికి ప్రజల్లో ఉన్న అభిమానం, ఆయన నాయకత్వం చూసి ఎన్టీఆర్ మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో అనంతపురం జిల్లా చరిత్ర పరిటాల రవీంద్ర అడుగుజాడల్ని అనుసరించిందంటే అతిశయోక్తి కాదు. అధికార బలంతో శత్రుసంహారం సాగిస్తాడని వేసుకున్న ప్రత్యర్థుల అంచనాలను పరిటాల రవీంద్ర చిత్తు చేశాడు. వివిధ గ్రామాల్లో ఫ్యాక్షన్ గ్రూపుల మధ్య రాజీ చేసి.. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు పునరావాసం కల్పించారు.



## రేపు పరిటాల రవి వర్ధంతి.. సిద్ధమవుతున్న వెంకటాపురం

- ఏర్పాట్లలో ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ బిజీ బిజీ
- భద్రతా చర్యలు చేపట్టిన పోలీసులు

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరిటాల రవీంద్ర 20వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురం సిద్ధమవుతోంది. సరిగ్గా 20 ఏళ్ల క్రితం, 2005 జనవరి 24వ తేదీన ఆయన అనంతపురం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద శత్రువుల చేతిలో నేలకొరిగారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 24వ తేదిన వర్ధంతి కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహిస్తున్నారు. వేలాదిగా పరిటాల అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈ వర్ధంతికి హాజరవుతుంటారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ ముఖ్యనాయకులు, ఇతర ప్రముఖులు ఈ వర్ధంతి కార్యక్రమానికి వస్తుంటారు. ఈసారి 20వ వర్ధంతి కావడంతో వేలాదిగా జనం వచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పరిటాల రవి సతీమణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల రవి తనయుడు, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వయంగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజక వర్గంలోని కీలక నాయకులంతా బుధవారం వెంకటాపురం తరలివెళ్లారు. భారీగా వచ్చే అభిమానుల కోసం ఏర్పాట్లు ఏ విధంగా ఉండాలన్నదానిపై సునీత, శ్రీరామ్‌తో చర్చించారు. మరోవైపు పోలీసు అధికారులు కూడా వెంకటాపురంలో ఈ ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతాపరంగా ఎలాంటి చర్యలు చేపట్టాలి, వాహనాల పార్కింగ్, వీఐపీల రాక తదితర అంశాల గురించి సునీత, శ్రీరామ్‌తో చర్చించారు. ఐదురోజుల ముందు నుంచే వెంకటాపురంలో హడావుడి మొదలైంది.





### పోరాటాలే కాదు.. ప్రజాసేవ కూడా..

ఓవైపు రాజకీయంగా బలమైన నాయకుడిగా ఎదగడమే కాకుండా.. శత్రువర్గాన్ని లేకుండా చేసుకున్నారు. కేవలం రాజకీయాల ద్వారానే ప్రజా సేవ కాదని సొంతంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. పంటలు పండక, కరవుతో అల్లాడుతున్న సమయంలో పేదింట్లో వివాహాలన్నది భారంగా మారింది. తమ ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేయలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు జరిగాయి. ఈ పరిస్థితిని గమనించి.. ఆ రోజుల్లోనే దాదాపు రెండున్నర లక్షల మంది జనం సమక్షంలో 550 జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. 2004 ఫెబ్రవరిలో 1116 జంటలకు వివాహలు చేయించారు. రవి చేపట్టిన సేవా కార్యక్రమాలు జిల్లాలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాయి.

### ప్రాణాలు తీస్తారని తెలిసినా.. వెనుకడుగు వేయని ధైర్యం అది

2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పరిటాల రవీంద్ర గెలిచినా.. తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో భయం పట్టుకుంది. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ వారికి వణుకు తెప్పించిన పరిటాల రవి వైపు అందరి కళ్లు పడ్డాయి. ఆయనను భౌతికంగా లేకుండా చేస్తారని అంతా ఊహించారు. ఎంతోమంది రవిని హెచ్చరించారు. కానీ పరిటాల రవీంద్ర మాత్రం భయంతో ఇంట్లో కూర్చోలేనని.. జనం మధ్యనే ఉంటానంటూ బయటకొచ్చారు. సెక్యూరిటీ తగ్గించినా.. చెడు సంకేతాలు వస్తున్నా.. ఆ రోజు జిల్లా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. 2005 జనవరి 24వ తేదీ.. అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం. ఎంతో మంది నాయకులతో కార్యాలయం సందడిగా ఉంది. పార్టీ మీటింగ్ అయ్యాక ఆయన అడుగు బయటపెట్టారు. అంతే బుల్లెట్ల వర్షం ఆయనపై దాడి చేసింది. బాంబులు పడ్డాయి. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే.. పరిటాల రవి రక్తపు మడుగులో కింద పడ్డారు. పిడుగుపాటు వంటి ఈ వార్తతో ఆంధ్ర రాష్ట్రం భగ్గుమంది. చివరి క్షణం వరకు ప్రజల అభిమానమే ఊపిరిగా భావించిన పరిటాల రవి మరణాన్ని ఎవరూ జీర్ణించుకోలేకపోయారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు అస్తమించని రవిగానే పరిటాలను చూస్తున్నారు. ఆయన మరణించి.. 20ఏళ్లైనా చెక్కుచెదరని అభిమానంతో వెంకటాపురంలో ఆయన ఘాట్ వద్దకు వచ్చి నివాళలర్పిస్తున్నారు.

### ఆగింది రవి గుండె మాత్రమే.. ఆయన ఆశయం కాదు

సీమ నేలపై బడుగు, బలహీన వర్గాల కోసం గర్జించిన నేత పరిటాల రవి.. పీడిత ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను అందించాలన్న తపనతో తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేశారు. ఫ్యాక్షన్ నిర్మూలన కోసం రాజీ లేని పోరు సాగించి, ఆ ఆశయ సాధనలోనే బలైపోయినా ఆయన ఆశయాలు మాత్రం కొనసాగుతున్నాయి. పరిటాల రవి రక్తపు మడుగులో పడి ఉండటాన్ని చూసి అత్యధికంగా రోదించింది ఆయన సతీమణి పరిటాల సునీతమ్మ. చుట్టూ ఈ కుటుంబాన్నే నమ్ముకున్న వేలాది మంది జనం. పసి వయసులో ఉన్న ముగ్గురు పిల్లలు, వంటిల్లు తప్ప వేరే లోకం తెలియని సునీతమ్మ. అంత్యక్రియల తర్వాత గుండెను రాయి చేసుకుని నమ్ముకున్న వారి కోసం ఆగిన రవి ప్రస్థానాన్ని మళ్లీ ప్రారంభించారు ఆమె. అప్పటి ప్రభుత్వ అరాచకాలతో శవాలు, రక్తపు మడుగు మధ్యన నామినేషన్ వేశారు. ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా దశాబ్ధ కాలం పాటు కాంగ్రెస్ పార్టీతో పోరాడారు. శత్రువులను ఎదుర్కొన్నారు. నమ్ముకున్న వేలాది మందికి అండగా నిలబడ్డారు. ఓవైపు పిల్లల బాధ్యత ఇంకో వైపు రాజకీయాలతో సునీతమ్మ రాటుదేలిపోయారు. పరిటాల కోటను చెక్కు చెదరనివ్వకుండా కాపాడారు. అంతేకాదు 2014 ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి కూడా చేపట్టారు. రాప్తాడు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారు. ముఖ్యంగా పరిటాల రవి కలలు కన్న విధంగా ఈ ప్రాంతానికి కృష్ణాజలాలు తీసుకొచ్చారు. నసనకోట సమీపంలో గురుకుల పాఠశాలను నిర్మించి రాష్ట్రంలోనే ఒక మోడల్ పాఠశాలగా తీర్చిదిద్దారు. ఇక పరిటాల రవి అసలైన వారసుడు శ్రీరామ్ కూడా తల్లికి చేయందించాడు. రవి వారసత్వాన్నే కాదు.. ఆయన ఆశయాల్ని, బాధ్యతల్ని కూడా అందుకున్నాడు. ఓవైపు రాప్తాడు ప్రజలకు అండగా ఉంటే.. ఇంకో వైపు కుమారుడు పరిటాల రవి అభిమానించే ధర్మవరం ప్రజలకు అండగా నిలిచారు. రవి చేపట్టిన ఉచిత వివాహాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ.. రవి పేరు పదిలంగా ఉంచుతున్నారు. ప్రతి ఏటా వర్ధంతి రోజున వేలాది మంది జనం సమక్షంలో రవి ఘాట్ వద్ద మీ ఆశయాలు కొనసాగిస్తామని ప్రమాణం చేస్తూ తల్లీ కొడుకులు ఈ ప్రాంతానికి అండగా నిలుస్తున్నారు.

కర్ణాటకలో రోడ్డు ప్రమాదం..

# ముగ్గురు వేద పాఠశాల విద్యార్థుల మృతి



బెంగళూరు: కర్ణాటకలో రోడ్డు ప్రమాదం జరిగింది. కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన విద్యార్థుల వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. మంగళవారం రాత్రి మంత్రాలయం నుంచి వేదపాఠశాల విద్యార్థులు కర్ణాటకలోని హంపి క్షేత్రానికి బయల్దేరారు. అక్కడ నరహరి తీర్థుల ఆరాధనకు 14 మంది విద్యార్థులతో వాహనం బయల్దేరింది. ఈ క్రమంలో సింధనూరు సమీపంలో వాహనం బోల్తాపడింది. డ్రైవర్ శివ, ముగ్గురు విద్యార్థులు అభిలాష, హైవదన, సుజేంద్ర అక్కడికక్కడే మృతిచెందారు. మరికొందరు విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సింధనూరు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో మంత్రాలయంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

**బాధిత కుటుంబాలను ఆదుకుంటాం: సీఎం చంద్రబాబు**

కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదం వార్త దిగ్భ్రాంతిని, తీవ్ర ఆవేదనను కలిగించిందని సీఎం చంద్రబాబు అన్నారు. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతి చెందిన వేద విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు.

**మంత్రులు లోకేశ్, రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి**

కర్ణాటక రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కర్ణాటకలో రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతిపై ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.

# కర్ణాటకలో ట్రక్ బోల్తాపడి 10 మంది దుర్మరణం



బెంగళూరు: కర్ణాటకలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. యల్లాపుర సమీపంలో ట్రక్కు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పది మంది దుర్మరణం పాలయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రులు సావనూర్ నుంచి యల్లాపుర సంతకు పండ్లను విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లాలోని సావనూర్ – హుబ్బళి రహదారిపై అటవీ ప్రాంతం మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ట్రక్కు డ్రైవర్ మరొక వాహనానికి దారి ఇచ్చే ప్రయత్నంలో వాహనం అదుపు తప్పి లోయలోకి దూసుకువెళ్లిందని తెలిపారు. ప్రమాదంలో 10 మంది అక్కడికక్కడే మరణించగా.. మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రులను హుబ్బళిలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

**మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా**

కర్ణాటకలో బుధవారం జరిగిన రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఉదయాన్నే ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ ప్రమాదంలో 11 మంది, రాయ్‌చూర్ ప్రమాదంలో నలుగురు మరణించారు.

ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారికి సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలని సీఎం సిద్ధరామయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా కర్ణాటకలో బుధవారం ఉదయం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ జిల్లాలోని యల్లాపుర సంతలో పండ్లు విక్రయించేందుకు కొంతమంది ట్రక్కులో వెళ్తుండగా ఆ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సావనూర్ – హుబ్బళి రహదారిపై ఈ ప్రమాదం జరిగింది.

రాయ్‌చూర్ జిల్లాలోని సింధనూర్‌లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 10 మంది గాయపడ్డారు.

ఇస్రో విడుదల చేసిన..

# మహా కుంభమేళా స్పేస్ వ్యూ చిత్రాలు

ప్రయాగరాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాతో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ కళకళలాడుతోంది. ఈనెల 13న మొదలైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది. ఈనేపథ్యంలో కుంభమేళాకు సంబంధించిన స్పేస్ వ్యూ చిత్రాలను బుధవారం ఇస్రో విడుదల చేసింది. అక్కడ మౌలిక సదుపాయాల కల్పన ఎలా జరిగిందో హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేకరించిన చిత్రాల్లో వెల్లడవుతోంది. తాత్కాలికంగా నిర్మించిన టెంట్ హౌస్‌లు, తేలియాడే వంతెనల ఏర్పాటుతో గత కొద్దినెలలకు ఇప్పటికీ మధ్య తేడా స్పష్టమవుతోంది.

ప్రయాగరాజ్‌లో ఏర్పాటు చేసిన శివాలయ పార్క్ కూడా ఆ దృశ్యాల్లో కనిపించింది. 2024 ఏప్రిల్ 6వ తేదీన ఫొటోలో ఆ ప్రాంతమంతా ఖాళీగా కనిపించగా.. 2024 డిసెంబర్ 22, 2025 జనవరి 10 చిత్రాల్లో వివిధ మౌలిక సదుపాయాలతో పాటు అక్కడి శివాలయ పార్క్ కూడా దర్శనమిచ్చింది. భారతదేశం మ్యాప్‌లో అది కనిపించింది. ఇదిలా ఉంటే.. 45 రోజుల పాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరనుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి కూడా లభిస్తుందని తెలిపాయి. 10 వేల ఎకరాల్లో కుంభమేళాకు ఏర్పాట్లు చేశామని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు.



# ఓటమి భయంతోనే ఆప్ రోజుకో హామీ ఇస్తోంది

◆ప్రధాని నరేంద్ర మోదీ విమర్శ



న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలతో రాజకీయ వాతావరణం రోజు రోజుకి వేడెక్కిపోతోంది. తాజాగా బుధవారం ఢిల్లీలో బీజేపీ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ ఆమ్ ఆద్మీ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "ఢిల్లీలో ఆప్‌కు ఓటమి తప్పదు. అది తెలిసే రోజుకో హామీ ఇస్తోంది. ఆ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. దీనిపై అధికార పార్టీని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆప్ మోసాలకు శీష్‌మహల్ ఒక ఉదాహరణ. ఢిల్లీ ఎన్నికల్లో కార్యకర్తల వల్లే బీజేపీకి విజయం దక్కుతుంది. ప్రతి పోలింగ్ కేంద్రంలో 50 శాతం ఓట్లు బీజేపీకే పడేలా కార్యకర్తలు ప్రచారం నిర్వహించాలి" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.



# మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం: 12 మంది దుర్మరణం

జల్‌గావ్: మహారాష్ట్రలోని జల్‌గావ్ జిల్లాలో బుధవారం సాయంత్రం ఘోర రైలు ప్రమాదం సంభవించింది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణికుల మీద నుంచి మరో రైలు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. దాదాపు 40 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని పలు ఆస్పత్రులకు తరలించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని, క్షతగాత్రుల చికిత్స ఖర్చులు భరిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

బుధవారం సాయంత్రం 5 గంటల సమయంలో పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు వ్యాపించినట్లు వదంతులు వ్యాపించగా.. భయంతో ప్రయాణికులు ఆ రైలు చైన్ లాగి పట్టాలపై దిగారు. ఈక్రమంలో పట్టాలు దాటుతుండగా పచోరా రైల్వే స్టేషన్ సమీపంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చి వారిని ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనపై తమకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఒక కోచ్‌లో హాట్ యాక్సిల్ లేదా బ్రేక్ బైండింగ్ కారణంగా నిప్పురవ్వలు చెలరేగాయని అధికారి ఒకరు చెప్పారు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురై చైన్ లాగారని తెలిపారు. కొందరు ట్రాక్‌పై దూకేసిన సమయంలో కర్ణాటక ఎక్స్‌ప్రెస్ రావడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఈ ఘటనలో ఇప్పటివరకు 10 నుంచి 12 మంది వరకు మృతిచెంది ఉంటారని మహారాష్ట్ర మంత్రి గిరీశ్ మహాజన్ తెలిపారు.

ఈ ఘటనపై సెంట్రల్ రైల్వే అధికారులు స్పందించారు. "ప్రయాణికులు చైన్ లాగితే లక్నో– ముంబయి (పుష్పక్ ఎక్స్‌ప్రెస్) రైలు ఆగింది. ఈ రైలు ఆగాక ఒక బోగీ నుంచి కొందరు ప్రయాణికులు దిగి మరో ట్రాక్ పైకి వెళ్తున్న క్రమంలో అటుగా వస్తున్న బెంగళూరు – ఢిల్లీ (కర్ణాటక ఎక్స్‌ప్రెస్) రైలు ప్రయాణికుల్ని ఢీకొట్టింది. గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించేందుకు అంబులెన్సులు పంపాం. ఘటనా స్థలికి విపత్తు సహాయక రైలు బయల్దేరింది" అని తెలిపారు.

**ఈ దుర్ఘటన కలచివేసింది: సీఎం ఫడణవీస్**

రైలు ప్రమాద ఘటనపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపం తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "నా మంత్రివర్గ సహచరుడు గిరీశ్ మహాజన్, జిల్లా ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా అధికార యంత్రాంగం మొత్తం రైల్వే అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తోంది. క్షతగాత్రులకు తక్షణమే చికిత్స అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎనిమిది అంబులెన్సులను అధికారులు పంపారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు జనరల్ ఆస్పత్రులతో పాటు సమీపంలోని ఇతర ప్రైవేటు ఆస్పత్రులను సిద్ధంగా ఉంచారు. మేమంతా అక్కడి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. అవసరమైన సహాయాన్ని తక్షణమే అందిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# త్రివేణి సంగమంలో యూపీ సీఎం యోగి పుణ్యస్నానం

ప్రయాగ్‌రాజ్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు బుధవారం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విచ్చేశారు. సీఎం యోగి, డిప్యూటీ సీఎంలు కేశవ్ ప్రసాద్ మౌర్య, బ్రజేశ్ పాఠక్ సహా కేబినెట్ మంత్రులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. ఈనెల 13వ తేదీన ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కోట్లాది మందికి భారీ ఏర్పాట్లు చేసింది.

# ట్రంప్ నిర్ణయంతో భారత్ అప్రమత్తం

## ◆ వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం!

తాజాగా అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం.

సరైన పత్రాలు లేకుండా దాదాపు 18 వేల మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు




సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు.

కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు.

అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# పనామా కాలువ మాదే.. అమెరికా ఇచ్చిన బహుమతి కాదు

## ◆ పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో ఆగ్రహం



దావోస్: పనామా కాలువ తమదేనంటూ గత కొన్ని రోజులుగా వ్యాఖ్యానిస్తున్న డొనాల్డ్ ట్రంప్.. ఇటీవల తన ప్రమాణస్వీకారం సమయంలోనూ దీని గురించి ప్రస్తావించారు. ఆ కాలువను తప్పకుండా వెనక్కి తీసుకుంటామని పునరుద్ఘాటించారు. దీనిపై పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినో తీవ్రంగా స్పందించారు. ఈ కాలువను అమెరికా తమకేం బహుమతిగా ఇవ్వలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు.

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ములినో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పనామా కాలువపై ట్రంప్ చెప్పిన ప్రతి మాటను మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.. ఎందుకంటే అదంతా అవాస్తవం. ఆ కాలువ అమెరికా నుంచి మాకు రాయితీగానో.. బహుమతిగానో వచ్చింది కాదు. అది మాది. మాకు మాత్రమే సొంతం" అని తెలిపారు.

గత సోమవారం జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. "పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దానిని చైనాకు ఇవ్వలేదు. పనామాకు ఇచ్చాం. ఇప్పుడు దాన్ని వెనక్కి తీసుకుంటాం" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే ములినో స్పందించారు. అంతేగాక, ఈ కాలువ విషయంలో చైనా ఎలాంటి జోక్యం చేసుకోవడం లేదని ఆయన తెలిపారు. ఇలాంటి ప్రకటనలతో పనామా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని అన్నారు.

ఈ కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీనిని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరు దేశాల మధ్య వివాదం రాజుకుంది.



# ఫ్లోరిడాను కప్పేసిన మంచు

## ◆ 2100 విమాన సర్వీసులు రద్దు

అమెరికా దక్షిణ భాగంపై శీతాకాల తుపాను భారీగా విరుచుకు పడుతోంది. ఫ్లోరిడాలోని పెన్సకోలా ప్రాంతంలో 5-12 అంగుళాల మందాన రికార్డు స్థాయిలో మంచు కురుస్తున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. 1989 తర్వాత ఇదే అత్యధికం అని పేర్కొంది. మంచు తుపాను కారణంగా అమెరికా వ్యాప్తంగా 2100 విమాన సర్వీసులు రద్దు చేశామని అధికారులు తెలిపారు. టెక్సాస్, లూసియానా, మిసిసిపి, అలబామా, జార్జియా, సౌత్ కరోలినా, ఫ్లోరిడా రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో 10 అంగుళాల తీవ్రతతో మంచు కురుస్తున్నట్లు వెల్లడించారు. దట్టమైన మంచు కురుస్తుండటంతో న్యూయార్క్, జార్జియాలతోపాటు పలు రాష్ట్రాల్లో గవర్నర్లు ఎమర్జెన్సీని ప్రకటించారు. రోడ్లపై దట్టంగా మంచు పేరుకుపోవడం వల్ల వాహనాలు నిలిచిపోయాయి. విపరీతమైన చలి కారణంగా టెక్సాస్, జార్జియా, మిల్వాకీలలో నలుగురు మరణించినట్లు ఏబీసీ న్యూస్ వెల్లడించింది.

లూసియానాలోని న్యూ ఆర్లీన్స్ చుట్టూ మంచు తుఫాను తీవ్రత అధికంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. దీంతో అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మూసివేశామన్నారు. లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు రోజురోజుకు తీవ్రంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దట్టమైన హిమపాతం కారణంగా ప్రజలు అత్యవసరం అయితే తప్ప రోడ్డపైకి రావద్దని సూచించారు. ఆర్కిటిక్ వైపు నుంచి వీస్తున్న అతిశీతల వాయువుల వల్ల అమెరికా తూర్పు తీరంపై మంచు దట్టంగా పరుచుకుంటోంది.

# ట్రంప్ భారత్‌కే తొలి ప్రాధాన్యం

## ◆ జైశంకర్‌తోనే మొదటి భేటీ

అగ్రరాజ్యం అమెరికా నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ తన రెండో హయాంలో భారత్‌కే ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు కన్పిస్తోంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో తన తొలి భేటీలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమయ్యారు. భారత్‌కు ప్రాధాన్యతనిస్తూ అమెరికా ఈ భేటీని ఏర్పాటు చేసింది. రూబియోతోపాటు అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్టనూ జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారానికి భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మార్కో రూబియోతో ఆయన భేటీ అయ్యారు.




అగ్రరాజ్య విదేశాంగ మంత్రిగా రూబియో బాధ్యతలు స్వీకరించిన గంట లోపే ఈ సమావేశం జరగడం గమనార్హం. దాదాపు గంటకు పైగా వీరిద్దరూ చర్చల్లో పాల్గొన్నారు. భారత్ - అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలోపేతమయ్యే దిశగా పలు అంశాలపై వీరు చర్చలు జరిపారు. సమావేశం తర్వాత వీరిద్దరూ మీడియాకు ఫొటోలిచ్చారు.

### చైనాకు క్వాడ్ వార్నింగ్..

ఇక, ఈ భేటీకి ముందు జైశంకర్.. క్వాడ్ దేశాల సమావేశంలో పాల్గొన్నారు. ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత జరిగిన ఈ తొలి క్వాడ్ భేటీలో భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ దేశాల విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతిభద్రతలు, స్వేచ్ఛాయుత సహకారం వంటి అంశాలపై నాలుగు దేశాల మంత్రులు చర్చలు జరిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో యథాతథ స్థితిని మార్చేందుకు తీసుకునే ఏకపక్ష చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామంటూ క్వాడ్ కూటమికి చైనాను పరోక్షంగా హెచ్చరించింది.

# రష్యా చర్చలకు రాకపోతే ఆంక్షలు విధిస్తా

## ◆ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో త్వరలో భేటీ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దాదాపు మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని వైట్ హౌస్‌లో విలేకరులకు వెల్లడించారు.

"యుద్ధం అనేది అసలు మొదలు కాకూడదు. నేను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలకు త్వరలో ముగింపు పలుకుతా. కీవ్‌లో శాంతి ఒప్పందంపై చర్చలకు రష్యా రాకపోతే ఆంక్షలు విధిస్తా. మాస్కో ఎప్పుడూ ఉక్రెయిన్‌ను ఆక్రమించేది కాదు. పుతిన్‌తో నాకు చాలా బలమైన అవగాహన ఉంది. చాలా తెలివైన వ్యక్తి. ఆయనకు అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌పై గౌరవం లేదు. పుతిన్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా" అని ట్రంప్ పేర్కొన్నారు.

ఇక యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్‌కు ఆయుధ సరఫరా కొనసాగిస్తారా అని ఓ విలేకరి ప్రశ్నించగా.. ట్రంప్ బదులిచ్చారు. 'మేము దానిని పరిశీలిస్తున్నాం. ఈ విషయంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెనెస్కీతో మాట్లాడుతున్నాం. శాంతి ఒప్పందం జరగాలని ఆయన బలంగా కోరుకుంటున్నారు' అని వ్యాఖ్యానించారు.

# అభిషేక్ వర్మ విధ్వంసం.. అరంభం అదిరింది

## ఇంగ్లండ్‌పై టీమిండియా ఘన విజయం!




సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. కోల్‌కతా వేదికగా బుధవారం జరిగిన తొలి టీ20లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. అభిషేక్ శర్మ(34 బంతుల్లో 5 ఫోర్లు,8 సిక్సలతో 79) విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత్ సునాయస విజయాన్నందుకుంది. ఈ గెలుపుతో 5 టీ20ల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో నిలిచింది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్(44 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సలతో 68) ఒంటరి పోరాటం చేయగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. హ్యారీ బ్రూక్(17), జోఫ్రా ఆర్చర్(12) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్.. అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో 12.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 133 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మతో పాటు సంజూ శాంసన్(20 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 26), తిలక్ వర్మ(16 బంతుల్లో 3 ఫోర్లతో 19 నాటౌట్) రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/21) రెండు వికెట్లు తీయగా..ఆదిల్ రషీద్‌కు ఓ వికెట్ దక్కింది. ఇరు జట్ల మధ్య రెండో టీ20 శనివారం చెన్నై వేదికగా జరగనుంది.

**సంజూ అదిరిపోయే ఆరంభం..**

స్వల్ప లక్ష్య చేధనకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు సంజూ శాంసన్, అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. దూకుడుగా ఆడిన ఈ జోడీ తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించింది. భారీ షాట్ ఆడబోయి సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్(0) ఒకే ఓవర్‌లో వెనుదిరిగినా.. తిలక్ వర్మతో కలిసి అభిషేక్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 29 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అభిషేక్ శర్మ ఇచ్చిన క్యాచ్‌ను నేలపాలు చేశారు. ఈ అవకాశంతో అతను చెలరేగిపోయాడు.

**అభిషేక్ శర్మ ఊచకోత..**

భారీ సిక్స్‌లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసిన టీమిండియా.. అనంతరం అదే జోరును కొనసాగించింది. ముఖ్యంగా అభిషేక్ శర్మ భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ.. అనంతరం మరింత దూకుడుగా ఆడుతూ భారీ సిక్సర్లు కొట్టాడు. అభిషేక్ శర్మను ఆదిల్ రషీద్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చినా.. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా(3 నాటౌట్)తో కలిసి తిలక్ వర్మ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.



## అత్యధిక సిక్స్‌లు, ఫోర్లు బాదింది వీరే..

మరి కొద్ది రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ సమరం ప్రారంభం కానుంది. ఈ ట్రోఫీ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పాకిస్థాన్ వేదికగా ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీ జరగనుంది. టీమిండియా మ్యాచుల వరకు మాత్రం దుబాయ్ లో నిర్వహించనున్నారు. ఇప్పటికే టీమిండియా జట్టును కూడా ప్రకటించారు. ట్రోఫీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ ఛాంపియన్స్ ట్రోఫీ ఎప్పుడు మొదలైంది, ఈ మెగా టోర్నీ చరిత్రలో ఎక్కువ బౌండరీలు, సిక్స్ లు బాదిన టీమిండియా బ్యాటర్లు ఎవరో తెలుసుకుందాం.

1998లో ఈ టోర్నీ ప్రారంభమైంది. అప్పటి నుంచి 2009 వరకు ప్రతీ రెండేళ్లకు ఓ సారి నిర్వహిస్తూ వస్తున్నారు. కానీ ఆ తర్వాత నుంచి నాలుగేళ్ల పాటు గ్యాప్ ఇస్తూ 2013, 2017లో నిర్వహించారు. అనంతరం మళ్లీ 8 ఏళ్లకు 2025లో ఇప్పుడు నిర్వహిస్తున్నారు. అంటే ఇది ఇప్పుడు 10వ ఎడిషన్.

ఈ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో శిఖర్ ధావన్ ఎక్కువ ఫోర్లు బాదాడు. 2013, 2017 ఎడిషన్లలో పాల్గొన్నాడు ధావన్. అప్పుడు 10 మ్యాచుల్లోని 10 ఇన్నింగ్స్ లో 79 ఫోర్లు కొట్టాడు.

ఆ తర్వాతి స్థానంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఉన్నాడు. 1998 నుంచి 2004 వరకు 13 మ్యాచుల్లోని 11 ఇన్నింగ్స్‌లో 66 సార్లు బంతిని బౌండరీ తరలించాడు.

మూడో స్థానంలో విరాట్ కోహ్లీ ఉన్నాడు. 2009-2017 మధ్యలో 13 మ్యాచుల్లో 12 ఇన్నింగ్స్ ఆడిన కోహ్లీ 53 ఫోర్లను నమోదు చేశాడు.

రోహిత్ శర్మ 2013 నుంచి 2017 వరకు 10మ్యాచుల్లోని 10 ఇన్నింగ్స్ లో 51 ఫోర్లు బాదాడు.

సచిన్ తెందుల్కర్ ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నాడు. 1998 నుంచి 2009 వరకు ఆడిన మాస్టర్ 16 మ్యాచుల్లోని 14 ఇన్నింగ్స్ లో 49 ఫోర్లు బౌండరీ తరలించాడు.

**ట్రోఫీ చరిత్రలో ఎక్కువ సిక్స్‌లు బాదిన బ్యాటర్లు**

*గంగూలీ - 13 మ్యాచుల్లో 17 సిక్స్‌లు*
*హార్దిక్ పాండ్య - 5 మ్యాచుల్లో 11 సిక్స్‌లు*
*శిఖర్ ధావన్ - 10 మ్యాచుల్లో 8 సిక్స్‌లు*
*రోహిత్ శర్మ - 10 మ్యాచుల్లో 8 సిక్స్‌లు*
*విరాట్ కోహ్లీ - 13 మ్యాచుల్లో 8 సిక్స్‌లు*

### అండర్-19 టీ20 వరల్డ్ కప్..

## పాకిస్తాన్‌కు ఐర్లాండ్ షాక్

మలేసియాలో జరుగుతున్న మహిళల అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో సంచలనాలు నమోదవుతున్నాయి. ఇటీవల న్యూజిలాండ్‌ను నైజీరియా ఓడించిన విషయం తెలిసిందే. తాజాగా పాకిస్తాన్‌కు ఐర్లాండ్ షాకిచ్చింది. సూపర్-6 రౌండ్‌కు చేరుకోవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్లో ఐర్లాండ్ అద్భుతం చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్లో 13 పరుగుల తేడాతో (డీఎల్ఎస్ పద్ధతిలో) పాక్ను మట్టికరిపించి సూపర్-6కు అర్హత సాధించింది.

మరోవైపు, గ్రూపు దశలో ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని పాక్ తాజా ఓటమితో తర్వాతి రౌండ్ ఆశలను గల్లంతు చేసుకుంది. గతేడాది పాక్ సీనియర్ పురుషుల, మహిళల జట్లు టీ20 వరల్డ్ కప్ టోర్నీల్లో గ్రూపు దశలోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే. మ్యాచ్ విషయాని కొస్తే.. ఆటకు వర్షం అంతరాయం కలిగించడంతో రెండు ఇన్నింగ్స్‌ను 9 ఓవర్లకు కుదించి మ్యాచ్ను నిర్వహించారు. టాస్ గెలిచి ఐర్లాండ్ ముందుగా బ్యాటింగ్కు దిగగా.. ఆలిస్ వాల్ష్(31) కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ఆ జట్టు 9ఓవర్లలో వికెట్లు కోల్పోయి 69 రన్స్ చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో పాక్ చేతులెత్తేసింది. 9ఓవర్లలో 59/7 స్కోరుకే పరిమితమైంది. కెప్టెన్ కోమల్ ఖాన్(12) టాప్ స్కోరర్. ఎల్లీ మెక్గా(2/13)కు తోడు ఇతర బౌలర్లు రాణించడంతో ఐర్లాండ్ విజయం సాధించింది. ఈ నెల 25న సూపర్-6 మ్యాచ్‌లో ఐర్లాండ్.. సౌతాఫ్రికాను ఎదుర్కోనుంది.

## చరిత్ర సృష్టించిన అర్ష్‌దీప్ సింగ్..
## చాహల్ ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్!




టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత్ బౌలర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టీ20లో అర్ష్‌దీప్ సింగ్ తొలి స్పెల్‌లోనే 2 వికెట్లు పడగొట్టి ఈ ఘనతను సాధించాడు.

ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగగా.. తొలి ఓవర్‌లోనే ఆ జట్టు ఓపెనర్ ఫిల్ సాల్ట్(0)ను అర్ష్‌దీప్ సింగ్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. తన మరుసటి ఓవర్‌లో మరో ఓపెనర్ బెన్ డకెట్(4) క్యాచ్ ఔట్ చేశాడు. ఈ రెండు వికెట్లతో యుజ్వేంద్ర చాహల్ రికార్డ్‌ను అధిగమించాడు. 80 టీ20ల్లో యుజ్వేంద్ర చాహల్ 96 వికెట్లు పడగొట్టగా.. అర్ష్‌దీప్ సింగ్ 61 టీ20ల్లోనే 97 వికెట్లు తీసి అతన్ని వెనక్కినెట్టాడు.

ఈ జాబితాలో అర్ష్‌దీప్ సింగ్(97), యుజ్వేంద్రచాహల్(96) తర్వాత భువనేశ్వర్ కుమార్(87 టీ20ల్లో 90 వికెట్లు), జస్‌ప్రీత్ బుమ్రా(71 టీ20ల్లో 89 వికెట్లు) కొనసాగుతున్నారు. ఈ సిరీస్‌లో అర్ష్‌దీప్ సింగ్ మరో 3 వికెట్లు తీస్తే టీ20ల్లో 100 వికెట్ల మైలు రాయి అందుకున్న తొలి బౌలర్‌గా చరిత్రకెక్కనున్నాడు. 2022లోనే అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన అర్ష్‌దీప్ సింగ్ రెండేళ్ల వ్యవధిలోనే 100 వికెట్ల మైలురాయికి చేరువయ్యాడు. ఈ ప్రదర్శనతోనే అతను ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కించుకున్నాడు.

ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌కు అండగా.. వరుణ చక్రవర్తి ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడంతో ఇంగ్లండ్ 65 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. క్రీజులో జోస్ బట్లర్(43 బ్యాటింగ్)తో పాటు జకోబ్ బెతెల్(1 నాటౌట్) ఉన్నాడు.




# చెన్నై టీమ్ కొత్త జెర్సీని లాంచ్ చేసిన హీరోయిన్ సమంత!

మరో రెండు రోజుల్లో వరల్డ్ పికెల్ బాల్ లీగ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. జనవరి 24 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఈ లీగ్ లో పాల్గొనే తన జట్టు చెన్నై సూపర్ ఛాంప్స్ కు సంబంధించిన కొత్త జెర్సీని హీరోయిన్ సమంత లాంఛ్ చేసింది.

వరల్డ్ పికిల్ బాల్ లీగ్‌లో చెన్నై సూపర్ ఛాంప్స్ ఫ్రాంఛైజీని హీరోయిన్ సమంత కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆమె ఆ జట్టుకు యజమానిగా వ్యవహరిస్తోంది. సామ్ కొనుగోలు చేయడంతోనే ఈ గేమ్ ఇక్కడ చాలా మందికి పరిచయమైంది. అయితే తాజాగా ఆమె తన జట్టుకు సంబంధించిన కొత్త జెర్సీని లాంఛ్ చేసింది. చెన్నైలోని సత్యభామ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ స్టిట్యూట్ లో స్పెషల్ ఈవెంట్ ను నిర్వహించి ఈ జెర్సీని విడుదల చేసింది. రెడ్, ఎల్లో కలర్ కాంబినేషన్ లో ఈ జెర్సీని డిజైన్ చేశారు.

జెర్సీ లాంఛ్ చేసిన తర్వాత టీమ్‌తో కలిసి సెల్ఫీలకు పోజులిస్తూ సందడి చేసింది సమంత. ఈ ఈవెంట్లో సమంత ధగధగ మెరిసిపోతూ కనిపించడంతో.. ఆమె అందానికి ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ఇక ఈవెంట్‌లో సమంత మాట్లాడుతూ.. లీగ్ లో అద్భుతంగా రాణించాలని తమ జట్టుకు ఆల్ ది బెస్ట్ తెలిపింది. పికెల్ బాల్ ఎక్సైటింగ్ స్పోర్ట్ అని చెప్పిన సామ్.. ఫిట్ నెస్, కాంపిటీషన్, ఫన్ పరంగా ప్రజలను దగ్గర చేస్తుందని చెప్పుకొచ్చింది.

జనవరి 24 నుంచి ప్రారంభం కానున్న ఈ వరల్డ్ పికెల్ బాల్ లీగ్‌లో చెన్నై సూపర్ ఛాంప్స్ జట్టు తమ మొదటి మ్యాచ్ ను బెంగళూరు జవాన్స్‌తో తలపడనుంది. ఈ లీగ్‌లో మొత్తం ఆరు జట్లు బరిలోకి దిగనున్నాయి.

**పికిల్ బాల్ గేమ్ అంటే ఇదే**

పికిల్‌బాల్ గేమ్ 1965లో అమెరికాలో మొదలైంది. ఇప్పుడిప్పుడే ఈ ఆటకు మన దగ్గరా ఆదరణ దక్కుతోంది. అంతర్జాతీయంగా ఈ గేమ్ లో పెద్ద టోర్నీలే నిర్వహిస్తారు. టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్‌ను పోలి ఉంటుందీ ఈ పికిల్‌బాల్ గేమ్. ఇండోర్ లేదా అవుట్‌డోర్‌లో ఈ గేమ్‌ను ఆడొచ్చు. సింగిల్స్‌లో ఇద్దరు, డబుల్స్‌లో నలుగురు కలిసి ఆడతారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా ఈ గేమ్‌ను నిర్వహిస్తుంటారు. ఆటలో హార్డ్ ప్లాస్టిక్ బాల్, చెక్కతో చేసిన పాడిల్‌ను ఉపయోగిస్తారు.

బ్లో అప్

శ్రీ లీల



# జోరుగా 'సంక్రాంతికి వస్తున్నాం'

స్టార్ హీరో విక్టరీ వెంకటేష్, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ రన్ కొనసాగిస్తోంది. ఈ సినిమా పూర్తి ఫ్యామిలీ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రావడంతో ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తిని చూపుతున్నారు. ఇక ఈ సినిమా ఇప్పటికే రూ.200 కోట్ల క్లబ్‌లోకి ఎంటర్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్‌పై అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

కాగా, ఈ సినిమా రిలీజ్ అయ్యి 9 రోజులు గడస్తున్నా, కలెక్షన్స్ పరంగా మూవీ మాత్రం సాలిడ్‌గా దూసుకెళ్తోంది. ఈ సినిమా 9వ రోజైన బుధవారం కూడా 'సంక్రాంతికి వస్తున్నాం' హౌజ్‌ఫుల్ షోలతో దూసుకెళ్తోంది. బుధవారం సాయంత్రం, నైట్ షోలకు చాలా ఇంప్రెసివ్ ఆదరణ లభిస్తుండటంతో ఈ సినిమా నేడు కూడా సాలిడ్ నెంబర్స్ నమోదు చేయడం ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి. అటు ఈ వీకెండ్‌లో కూడా ఈ మూవీ భారీ నెంబర్స్ నమోదు చేయడం ఖాయమని తెలుస్తోంది.

ఈ సినిమాలో అందాల భామలు ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు.





# చరణ్ 16.. ఈ టైటిల్‌కి నో అంటున్న ఫ్యాన్స్!?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ, అంజలి హీరోయిన్స్ గా నటించిన లేటెస్ట్ చిత్రం "గేమ్ ఛేంజర్" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం తర్వాత చరణ్ యువ దర్శకుడు బుచ్చిబాబు సానాతో ఒక సాలిడ్ రూరల్ యాక్షన్ డ్రామా చేస్తున్న సంగతి తెలిసిందే. ఆల్రెడీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే లేటెస్ట్ గా మళ్ళీ సినిమా టైటిల్ పై పలు రూమర్స్ మొదలయ్యాయి. ఎప్పుడు నుంచో ఉన్న టైటిలే "పెద్ది" ని మేకర్స్ లాక్ చేసేసారు అన్నట్టుగా మళ్ళీ రూమర్స్ మొదలయ్యాయి.

నిజానికి ఈ టైటిల్ వేరే సినిమాకి బుచ్చిబాబు పెట్టుకున్నది అన్నట్టుగా టాక్. అలాగే ఆ సబ్జెక్టుకి ఇపుడు చరణ్ చేస్తున్న సబ్జెక్టుకి కూడా ఎలాంటి సంబంధం లేదనే తెలుస్తుంది. ఇక ఇపుడు వైరల్ అవుతున్న టైటిల్ కి అభిమానులు కూడా ససేమిరా నో అనే సోషల్ మీడియాలో చెబుతున్నారు. మరి మేకర్స్ ఈ చిత్రానికి ఏ టైటిల్ పెడతారు అనేది చూడాలి. ఇక ఈ భారీ సినిమాకి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా వృద్ధి సినిమాస్ అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

# 'అఖండ 2' సగానికే పైసా వసూల్ అంటున్న థమన్



నందమూరి బాలకృష్ణ నటించిన లేటెస్ట్ మూవీ 'డాకు మహారాజ్' సక్సెస్ వేడుకలు తాజాగా జరుపుకుంది చిత్ర యూనిట్. ఈ సినిమాను దర్శకుడు బాబీ కొల్లి పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించగా బాలయ్య మరోసారి తన నటవిశ్వరూపంతో ఈ సినిమాను బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిపాడు. ఇక ఈ సినిమా సక్సెస్ వేడుకలో మ్యూజిక్ డైరెక్టర్ థమన్ బాలయ్య నెక్స్ట్ మూవీ 'అఖండ 2'పై ఓ సాలిడ్ అప్డేట్ అయితే ఇచ్చాడు.

మాస్ చిత్రాల దర్శకుడు బోయపాటి శ్రీను 'అఖండ 2'ని ఎలా తెరకెక్కిస్తున్నాడో తనకి తెలుసని.. ఈ సినిమా మాస్ జాతరగా ఉండనుందని.. బాలయ్య మరోసారి అభిమానులకు ఫుల్ మీల్స్ పెడతాడని.. ఈ సినిమా ఇంటర్వెల్ వరకే ఆడియెన్స్‌కు పైసా వసూల్ చేసేలా ఉంటుందని థమన్ కామెంట్ చేశాడు.

ఇలా 'అఖండ 2' మూవీపై థమన్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ సినిమాను వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేయాలని బోయపాటి తీవ్రంగా కష్టపడుతున్నారు.

# సుమ అడ్డాలో మాస్ కా దాస్ 'లైలా' సందడి!



ప్రస్తుతం మన టాలీవుడ్ నుంచి విడుదలకి రాబోతున్న లేటెస్ట్ చిత్రాల్లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా దర్శకుడు రామ్ నారాయణన్ తెరకెక్కించిన ఇంట్రెస్టింగ్ ఎంటర్టైనర్ చిత్రం "లైలా" కూడా ఒకటి. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో కూడా కనిపించనుండగా ఇపుడు సినిమా పాటలు ఒకొకటిగా రిలీజ్ కి వస్తున్నాయి.

ఇక ఇవి మాత్రమే కాకుండా ప్రమోషన్స్ కూడా మేకర్స్ స్టార్ట్ చేసేసి ఆల్రెడీ స్మాల్ స్క్రీన్స్ షోస్ లోకి కూడా ఎంటర్ అయ్యిపోయారు. ఇలా ఈటీవీ ఫేమస్ షో "సుమ అడ్డా"లో ఓ స్పెషల్ ఎపిసోడ్ కి గాను వీరు హాజరయ్యి సందడి చేశారు. మరి ఈ ఎపిసోడ్ నెలాఖరు టెలికాస్ట్ కి తీసుకొస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇక సినిమా షూటింగ్ కూడా నేటితోనే పూర్తి చేసేయగా ఈ ఫిబ్రవరి 14న రిలీజ్ కి తీసుకొస్తున్నారు. ఇక ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందించగా సాహు గారపాటి నిర్మాణం వహిస్తున్నారు.

# నేపాల్‌లో దుమ్మురేపిన 'గుంటూరు కారం' పాట





సూపర్ స్టార్ మహేశ్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా తెలుగులో హిట్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమాలో కుర్చి మడత పెట్టి సాంగ్ మాత్రం ఎల్లలు దటిపోయింది. చిత్రం విడుదలై ఏడాది అయినా పాటకు మాత్రం ఏమాత్రం క్రేజ్ తగ్గలేదు. టాలీవుడ్, బాలివుడ్ అనే తేడా లేకుండా ఓ ఊపు ఊపేసింది. అటు దేశ, విదేశాల్లో కూడా దుమ్మురేపింది.

తాజాగా నేపాల్‌లో కూడా ఈ పాట అదుర్స్ అనిపించింది. అక్కడి యువతులు కుర్చి మడత పెట్టి సాంగ్‌కు అదిరిపోయే స్టెప్పులు వేసి అదరహో అని అనిపించారు. ఇద్దరు యువతులు వేసిన స్టెప్పులు చూసి స్థానికులు ఆశ్చర్య పోయారు. నేపాల్ కాలేజీల్లో నూ, స్కూళ్లలోనూ ఈ పాటతో విద్యార్థులు సందడి చేస్తున్నారు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో చూసిన మహేశ్ బాబు అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నిజమైన గ్లోబల్ స్టార్ అంటే మహేశ్ బాబు అంటూ కామెంట్స్ పెడుతున్నారు.



# వీల్ చైర్‌లో రష్మిక మందన్న

పుష్ప ద రూల్ తో బిగ్గెస్ట్ హిట్ అందుకున్న రష్మిక మందన్న ఆ తర్వాత దాని సక్సెస్‌లో అంతగా పాలు పంచుకోలేకపోయింది. మరోపక్క బిజీ షెడ్యూల్స్ అంటూ షూటింగ్స్ లో పాల్గొంటున్న రష్మిక మందన్న ఈమధ్యన జిమ్ చేస్తూ గాయపడింది. కాలుకు కట్టు వేసుకుని తనకు ప్రమాదం జరిగిన విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసింది.

కొద్దిరోజులుగా రెస్ట్‌లో ఉన్న రష్మిక మందన్న తాజాగా వీల్ చైర్ లో కనిపించి షాకిచ్చింది. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌లో వీల్ చైర్‌లో కూర్చొని రష్మిక కనిపించడమే కాదు, ఆమె కారు నుంచి దిగడానికి ఇబ్బంది పడుతూ కనిపించింది. ఒకే కాలితో కారు నుంచి దిగి కుంటుతూ వీల్ చైర్ లో కూర్చుంది.

రష్మిక కుంటుతూ వీల్ చైర్‌లోకి ఎక్కిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఇది చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలని కామెంట్లు పెడుతున్నారు.

# 'వీర ధీర శూరన్ పార్ట్ 2' విడుదల తేది ఖరారు..



తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'వీర ధీర శూరన్ పార్ట్ 2' ఇప్పటికే ప్రేక్షకుల్లో సాలిడ్ అంచనాలను క్రియేట్ చేసింది. ఈ సినిమాను దర్శకుడు ఎస్‌యు అరుణ్ కుమార్ డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా పోస్టర్స్ ఈ మూవీపై మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి.

అయితే, ఈ సినిమా నుంచి మేకర్స్ తాజాగా ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ లాక్ చేశారు. వీర ధీర శూరన్ పార్ట్ 2 చిత్రాన్ని మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. తొలుత ఈ సినిమాను 2025 పొంగల్ బరిలో రిలీజ్ చేయాలని చూశారు. కానీ అజిత్ నటించిన విదాముయార్చి మూవీ రిలీజ్ ప్రకటించడంతో విక్రమ్ సినిమా వాయిదా పడింది.

ఇక ఇప్పుడు మార్చి 27న ఈ మూవీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో దాషార విజయన్ హీరోయిన్‌గా నటిస్తుండగా జి.వి.ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తెలుగులో ఈ సినిమాను ఎన్‌విఆర్ సినిమా సంస్థ రిలీజ్ చేయనుంది.